




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 10+4 వెల : 6.50




గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 19 జనవరి, 2024న మధ్యాహ్నం 3 గంటలకు సామాజిక సమతా సంకల్పసభలో పాల్గొని, సాయంత్రం 6 గంటలకు స్వరాజ్ మైదానంలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




మ్యూజికల్ ఫౌంటెన్ & ఉద్యానవనం




అంబేద్కర్ జీవిత విశేషాలతో 36 కుడ్య చిత్రాలు





అంబేద్కర్ చైత్య మ్యూజియం

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రత్యేకతలు

- డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎత్తు 125 అడుగులు
- కింద పీఠం (పెడస్టల్) ఎత్తు 81 అడుగులు
- పెడస్టల్ సైజు 3,481 చదరపు అడుగులు
- పెడస్టల్ తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు 206 అడుగులు
- పెడస్టల్ లో జీ+2తో గదుల నిర్మాణం
- బౌద్ధ వాస్తు శిల్పకళలోని కాలచక్ర మహా మండల డిజైన్ తో పీఠం ఏర్పాటు..
- పీఠం (పెడస్టల్) మొత్తం జీ+2 ఐసాసిలెస్, ట్రెపీజియం ఆకారంలో ఆర్సీసీ నిర్మాణం..
- రాజస్థాన్ పింక్ శాండ్ స్టోన్ తాపడంతో పెడస్టల్ నిర్మాణం..

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ ప్రత్యేకతలు


- రూ. 404 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా స్వరాజ్ మైదాన్ ను తీర్చిదిద్దిన జగనన్న ప్రభుత్వం
- 18.81 ఎకరాల స్వరాజ్ మైదానంలో ఆహ్లాదకరమైన ఉద్యానవనం..
- పర్యాటకులను ఆకర్షించేలా, అంబేద్కర్ జీవిత విశేషాలు తెలియచేసి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్..
- డా. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను వివరించే కుడ్య చిత్రాలతో కూడిన కొలనేడ్..
- 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్..
- 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టు..
- చిన్నారులు ఆడుకోవటానికి ప్లే ఏరియా..
- స్మృతివనం ఆవరణలో మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు, స్మృతివనం చుట్టూ ఉదయం, సాయంకాల వేళల్లో వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకునేలా ప్రత్యేక మార్గాలు..




కాలచక్ర మహా మండపం



విహార ఆంఫి థియేటర్



14' ఎత్తు x 22' పొడవు నెమలి ఆకృతి



జీవ కళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు

# జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదు, అది రాష్ట్ర ప్రభుత్వ విధానం ..

డా. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాహితీ
గత వారంతో కూడిన పుస్తకాల ఈ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 10+4 వెల : 6.50

భూగర్భ జలగణన
అధికారిపై హత్యాయత్నం 6లో
అయోధ్యకు లక్ష చిన్న లడ్డూలు
350 బాక్సుల్లో తరలింపు





విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ మహాశిల్పం

## అంబేద్కర్ మహాశిల్పం
# నేడే ఆవిష్కరణ

**● జాతికి అంకితం చేయనున్న సిఎం జగన్ ● 18 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనం ● రూ. 404 కోట్ల వ్యయంతో నిర్మించిన మహావిగ్రహం**

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ స్వరాజ్యమైదానంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ రచన రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంశ్య విగ్రహాన్ని శుక్రవారం సిఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఈ విగ్రహాన్ని నిర్మించారు.మొత్తం రూ.404 కోట్లతో 18.81 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మతివనాన్ని తీర్చిదిద్దారు.ఈ విగ్రహం ఎత్తు 125 అడుగులు, కింద ≫7

## పేదల ఇళ్ల నిర్మాణానికి
# వడ్డీ చెల్లింపులు

## లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 46.9 కోట్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ జమ
## 22 లక్షల ఇళ్లలో 8.6 లక్షలు పూర్తి
### అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం: సిఎం జగన్



గురువారం తాడేపల్లిలో ఇళ్ల నిర్మాణ రుణ లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా వారికంటూ కొంత ఆస్తిని ఇవ్వగలిగామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదలందరికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయ పథంలో సాగుతున్నాయన్నారు. అడ్డంకులు, అవాంతరాలు పెట్టేందుకు ఎందరో ప్రయత్నించారని, అయిపప్పటికి ధర్మం విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారికి సొంతింటి కలను నేరవేర్చే దిశలో సిఎం జగన్ నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేసారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామాగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీనికూడా రీఎంబర్స్‌మెంట్ చేస్తున్నారు. తాజాగా వడ్డీ రాయితీకి అర్హులైన లబ్ధిదారులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లింపు చేసారు.ప్రతి ఆరునెలలకు ఒక సారి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసారు.

ఇళ్ల నిర్మాణ రుణ లబ్ధిదారులకు వడ్డీ రీఎంబర్సుమెంటు మొత్తానికి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.12.77లక్షలమంది లబ్ధిదారులకు పావలా వడ్డీ రుణాలను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించింది.ఇందులో వాయిదా మీరకుండా 4.07లక్షల మంది రుణం చెల్లింపు చేసారు.వారికి వడ్డీ రిఎంబర్స్‌మెంట్ మొత్తం రూ. 46.9 కోట్లు ఇవాళ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తాలను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసారు.

ఈ కార్యక్రమానికి ముందు వర్చువల్‌గా ≫7

## అధికారంలోకి రాగానే
# భూరక్షణ చట్టం రద్దు

### సర్వేలన్నీ టిడిపి-జనసేన కూటమికే అనుకూలం: టిడిపి అధినేత చంద్రబాబు


గురువారం గుడివాడలో ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు

**గుడివాడ జనవరి 18 ప్రభాత వార్త :** తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూరక్షణ చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ భూరక్షణ చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ఈ భూరక్షణ చట్టం వాస్తవానికి భూ భక్షణ చట్టం అని ఆయన విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ అనాలోచిత చర్యలపై విరుచుకుని పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూరక్షణ చట్టం పేరుతో పేదల భూములను దోచుకోవాలని పథకం పన్నారు. జగన్ నీ బిడ్డనంటుప్రచారం చేస్తున్నారని నిజానికి రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని, తడిగుడ్డతో గొంతులు కోసే రకం అని విమర్శించారు. బాబాయిని చంపి చెల్లెలపై కేసు పెటినఘనుడు అన్నారు. కోడి కత్తి కేసులో దళితుడైన శ్రీనుని ఐదేళ్లుగా జైల్లో పెట్టాడన్నారు. జగనన్న బాణం అంటూ తిరిగిన చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడని విమర్శించారు.

విశ్వసనీయతపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా వుందని మద్యపాన నిషేధం చేస్తామంటూ ప్రచారంచేసి ఆశాఖపై రూ.36వేల కోట్లు అప్పుతెచ్చిన మోసగాడని ఆరోపించారు. జాబ్ క్యాలండ్, డీయస్సీ ప్రకటించకుండా యువతను మోసం చేశారాన్నరు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచానికి అనుసందానం చేసి వర్క్ ఫ్రమ్ హోంని నడుపుతామని ప్రకటించారు. ప్రపంచంలో అన్నీ కంపెనీలను ఇక్కడికి తెచ్చి యువతకు ఉపాధి కల్పింస్తామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం రాతియుగంలోకి వెళ్లిందని రూ.13 లక్షల కోట్లు అప్పుతెచ్చి ఒక్కొక్క కుటుంబంపై రూ.4 నుంచి రూ.6 లక్షల భారం వేశారన్నారు. సంపద టిడిపి సృష్టిస్తే వైఎస్సార్సీ లూటి ≫7



## రామమందిరంపై
# పోస్టల్ స్టాంపు
## విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రామ మందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరి మాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ≫7

అయోధ్య విశేషాలు 5లో

## హోంమంత్రి తానేటి వనిత
# గోపాలపురానికి మార్పు

### నాలుగో జాబితా విడుదల చేసిన వైఎస్సార్సీ
### మరి కొందరు ఇన్‌చార్జీలను మార్చిన పార్టీ
### వివరాలు వెల్లడించిన మంత్రి బొత్స, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కసరత్తు,,నేతల చర్చల అనంతరం వైఎస్సార్సీ మరి కొన్ని స్థానాలకు ఇన్‌చార్జీలను మార్పు చేసింది. అభ్యర్థుల మార్పులు,చేర్పుల అనంతరం నాలుగవ విడుదత జాబితాను ముఖ్య మంత్రి కార్యాలయం వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.ఒక పార్లమెంటు స్థానానికి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జీల వివరాలను జాబితాల్లో తెలిపారు.ప్రాంతీయ సమన్వయకర్తలు, ముఖ్యనేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

మొదటి జాబితాలో 11 ,రెండో జాబితాలో 27, మూడో జాబితాలో 21 స్థానాలకు ఇన్‌చార్జీలను ప్రకటించారు.ఈ జాబితాలో హోం మంత్రి తానేటి వనితకు గోపాలపురం(ఎస్‌సీ) నియోజకవర్గానికి స్థాన చలనం చేసారు. జెడీ నెల్లూరు(ఎస్సీ) స్థానానికి ఎన్.రెడ్డప్ప,శింగనమల(ఎస్సీ) నియోజక వర్గానికి ఎం.వీరాంజనేయులును, ఇటీవలే టిడిపి నుంచి వైకాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ ఎంఎల్‌ఏ నల్లగట్ల స్వామిదాసుకు తిరువూరు(ఎస్సీ),. కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గానికి తలారి వెంకట్రావు, నంది కొట్కూరు(ఎస్సీ) నియోజకవర్గానికి సుధీర్ ధార, మడకశిర(ఎస్సీ) నియోజకవర్గానికి ఈర లక్కప్ప,కనిగిరి నియోజకవర్గానికి దుద్దాల నారాయణ యాదవ్,చిత్తూరు పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గానికి కె.నారాయణస్వామిని ఇన్‌చార్జీలుగా నియమించారు.

## కొనసాగుతున్న
# అంగన్‌వాడీల దీక్షలు


### రేపు అన్ని జిల్లాలలో రాస్తారోకోలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజు కొనసాగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీల సమావేశాన్ని బుధవారం విజయవాడలో నిర్వహించారు. అంగన్‌వాడీల నిరవధిక దీక్షలకు సంఘీభావంగా 20న అన్ని జిల్లాల్లో గంట పాటు రాస్తారోకోలు నిర్వహించాలని నిర్ణయం. సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేపారు. నోటీసులకు అంగన్వాడీలు లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదంటూ షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను పార్వతీపురం మన్యం జిల్లాలోని అంగన్వాడీలు ఐసీడీఎస్ కార్యాలయాలలో అందించారు. అయితే కొన్ని చోట్ల సీడీపీవోలు ఆ పత్రాలను స్వీకరించలేదు. దీంతో అంగన్వాడీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. గురువారం ఐసిడీఎస్ కార్యాలయాలకు తమ సమాధాన పత్రాలను అతికిస్తామని స్పష్టం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎస్మా, నోటీసులకు భయపడేది లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.అనంతపురం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించారు. వందలాది మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులు ఎండలో రోడ్డుపైనే కూర్చొని భోజనాలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. పుట్టపరినత హనుమాన్ సర్కిల్ నుంచి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలోని జ్యోతిబాపూలే పార్కు వదనద అంగన్వాడీలు ప్రభుత్వ నిర్లక్ష్య ≫7

## సుస్థిర అభివృద్ధి, లక్ష్యసాధనకోసం
# శ్రేష్ఠమైన వ్యూహాలు అమలు

### ఆరోగ్యకరమైన గ్రామంతోనే ఆరోగ్యవంతమైన సమాజం
### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్


గురువారం పద్మావతి వర్సిటీలో జాతీయవర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

**తిరుపతిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించటానికి శ్రేష్ఠమైన విధి విధానాలు అమలు చేయడంతో పాటు ఉత్తమ పద్ధతుల అమలకై వినూత్న విధానాలను అవలంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ సూచించారు. భారత పంచాయత్‌రాజ్ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఆరోగ్యకరమైన గ్రామం అనే అంశంపై మూడురోజుల జాతీయ వర్క్‌షాపును గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి ప్రారంభించారు. ఆరోగ్యకరమైన గ్రామం...సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకైఅవలంభించాల్సిన శ్రేష్టమైన వ్యూహాలు, ఉత్తమ పద్ధతులు అమలు చేయడమే జాతీయ వర్క్‌షాపు లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్త ఏర్పాటుతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులలో సర్పంచ్‌లు సలహాలు ఇచ్చేలా ఉండాలన్నారు. భారతదేశంలో పంచాయతీ రాజ్ అభివృద్ధిలో సర్పంచ్ కీలక వ్యక్తి అని అన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం కూడా అన్నారు. గ్రామ సర్పంచ్‌లలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలని, ≫7

## స్కిల్ స్కామ్ కేసు 23కు వాయిదా

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఎసిబి కోర్టులో మరోసారి స్కిల్ డెవలప్‌మెంటు కేసు విచారణకు వచ్చింది. కోర్టులో విచారణ సందర్భంగా, అప్రూవల్‌గా మారిన నిందితుడు సిరీష్ చంద్రకాంత్ షానువిచారించే క్రమంలో కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్యుమెంట్స్‌ను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అడిగారు. సిఐడి కోర్టులో సమర్పించిన డాక్యుమెంట్స్‌కు సంబంధించిన దానిపై పిటిషన్ దాఖలు చేయాలని చంద్రబాబు తరుపున న్యాయవాదులకు ఎసిబి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు సిరీష్ చంద్రకాంత్‌షా స్టేట్‌మెంట్ రికార్డును ఎసిబి కోర్టు వాయిదా వేసింది, నారా చంద్రబాబునాయుడు తరపున లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల23వ తేదికి కోర్టు వాయిదా వేసింది.

మునిగిన పడవ 7లో
గుజరాత్‌లో ఘోర ప్రమాదం, 8 మంది విద్యార్థులు మృతి

వార్త

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

- గురునానక్

# వన్యప్రాణులకు ఏదీ రక్షణ?


అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్లకార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇలా తమ పంటలకు, ప్రాణాలకు హాని కల్పిస్తున్న వన్య ప్రాణులను ఏదో రకంగా మట్టుపెడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాలో రాయలసీమ చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకు వస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి చంపు తున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. గతవారంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు పెద్దపులులు మృతిచెందిన కేసుకు సంబంధించి నలుగురు అధికారులను బుధవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విష ప్రయోగం ద్వారా పులిని మట్టు పెట్టారని ఆధారాలు లభించడంతో కొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అడవుల విధ్వంసం యధేచ్ఛగా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎర్రచందనం కోసం రాయ లసీమలోని కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలకు లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లింగ్ వెనుక ఉన్న బడా వ్యాపారులను అరెస్టు చేసినా ఇది ఆగడం లేదు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలో శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్ష శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఏదో ఒక రూపంలో ఏదో ఒకమార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మంది కూలీలు చనిపోయారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు. టేకు, ఇతర విలువైన వృక్ష సంపద తరలిపోతున్నది. అటు స్మగ్లర్లు, పదఘట్టనలు, ఇటు అడవుల విధ్వంసంతో ఆ ప్రాంతాలు అతలాకుతలమైపోతున్నాయి. దీంతో వన్యప్రాణులకు ఆహారం సంగతి అటుంచి తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావంతో ఆ ఏరియాలకు స్మగ్లర్ల కదలికలు కొంత తగ్గినా మళ్లీ ఇప్పుడు పుంజుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల వేట నిరాటంకంగా జరుగుతున్నట్లు చెప్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకు పైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందనే ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఆ ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. పులుల సంఖ్య అంతగా పెరగడం లేదు. ఒకపక్క అడవులు తగ్గిపోవడం మరొక పక్క విజృంభించిన విష ప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింతగా సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



## చిన్నదేశం పెద్ద సవాల్

జనవరి 9న భూటాన్ జాతీయ అసెంబ్లీకి జరిగిన తుది దశ ఎన్నికల్లో షేరింగ్ టోబ్గే నాయకత్వంలోని పీపుల్ డెమొక్రటిక్ పార్టీ 47సీట్లకుగాను 20సీట్లు కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం జరిగింది. ప్రపంచంలో అత్యధికజనాభా కలిగిన భారత్, చైనా మధ్యలో 14,824 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన చిన్నదేశం భూటాన్ తన ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టయినా పర్యాటక రంగం కరోనా వలన మందగించడంతో ఆ దేశ ఆర్థిక వృద్ధి గణనీయంగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో భూటాన్ ఆర్థిక వృద్ధి రేటు 1.7 శాతం. దీంతో ఆ దేశం నిరుద్యోగ శాతం 29గా నమోదైంది. స్థూలదేశీయ ఉత్పత్తికంటే స్థూలదేశీయ సంతోషానికే పెద్దపీటవేసే భూటాన్ రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా 2008లో రూపాంతరం చెందింది.

-సాయి సృజన్, పాలకుర్తి

## డాక్టరేట్‌లకు ఉపాధి!

తెలంగాణ రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పిహెచ్‌డి పట్టా పొందిన నిరుద్యోగులను గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో కాంట్రాక్టు విధానంలో లేదా దినసరి కూలీలుగా అయినాకూడా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. చాలా మంది ఉపాధి కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుంది. ప్రభుత్వ ముఖ్యశాఖలైన గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ప్రభుత్వంప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలుకు వాటిని ప్రచారం చేయడానికి లబ్ధిదారుల ఎంపిక నిధుల విడుదల వంటి అంశాలను పరిశీలించడం ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగామ

## దారి దీపాలు

చాలా చోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం చూస్తుంటాం. విద్యుత్, నీరు, ఆహారం, డబ్బులు ఏదీ అవసరానికి మించి వాడరాదు. దుబారాకు చరమగీతం పాడాలి. ఇలాచేయడంవల్ల పుడమి తల్లి కూడా సంతోషిస్తుంది. తద్వారా ముందు తరానికి దారిదీపాలవుతాయి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

## చైనా వలలో మాల్దీవులు

ప్రపంచం అంతా మనలను చూస్తున్న వేళ్ల భారత విదేశాంగ విధానంలో మాలదీవులతో ఒక చిక్కొచ్చిపడింది. మాలదీవులలో చైనా అనుకూల వైఖరి అవలంబించే పార్టీ అధికారంలోకి వచ్చి చైనా ప్రతిపాదించిన వన్‌బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టు వలలో పడి ఒక శ్రీలంక, పాకిస్థాన్‌లాగా మారడానికి సిద్ధంగా ఉంది. కరోనా సమయంలో ప్రపంచదేశాలకు కరోనా టీకా సరఫరా చేసి భారత్ తన పేరు ప్రతిష్టలు పెంచుకుంటే మాలదీవులు మాత్రం వద్దుపొమ్మని అంటుంది. దాని పర్యవసానాలు మొన్న జరిగిన మేయర్ ఎన్నికల గుణపాఠంతో నేర్చుకుంటారో లేదా తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చేతులు కాల్చుకుంటుందో కాలమే సమాధానం చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ

## అసలు సమస్యలు పట్టించుకోండి

శిలలు, శిల్పాలు పాతకాలపు కమ్యూనికేషన్ సాధనాలు ప్రచార సాధనాలు. ఆధునిక యుగంలో వాటి అవసరం లేనేలేదు. నిజంగా శ్రీరాముడు గొప్పవాడు. అంబేద్కర్ గొప్పవాడు. అలాగని వారి విగ్రహాలు విపరీతంగా కట్టి వాటి ప్రతిష్ట కోసం వాటి ఉత్సవాల కోసం నోములు చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో ఏమీ ఆలోచించకుండా సమస్యల్ని చెప్పనీయకుండా మైండ్ డైవర్ట్ చేస్తూ అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు 19వ తారీఖున 22వ తారీఖున ప్రకటించడం అంత మంచిదికాదు. శ్రీరాముడు భావజాలం ఉన్న తెలుగు పాఠాలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిగొప్పదైన భారత రాజ్యాంగం గురించి పాఠ్యాంశంగా ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో కేజి నుండి పిజి వరకు ప్రవేశపెట్టి నూటికి నూరు మార్కులు వచ్చేలా చేయాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చేనేత కార్మికులలో నైపుణ్యాన్ని పెంచాలి

**మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు వలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత జౌళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధిచేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది.**

చిలగాని జనార్ధన్

మారుతోన్న కాలానుగుణంగా రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్ పరిశ్రమల్లో మార్పు రావడంలేదు. అధునాతన శిక్షణ ఉత్పత్తులు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలేవీ కల్పించడం లేదు. అల్పకాలికంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడం మినహా ఇప్పటివరకు దీర్ఘకాలిక ప్రణాళిక, అందుకు తగ్గచర్యలు తీసుకున్న దాఖలాలేవీ లేవు. ప్రచార ఆర్భాటాలకోసం పరిశ్రమలు నెలకొల్పుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మినహా క్షేత్రస్థాయిలో పరిశ్రమల అభివృద్ధి తద్వారా సాధించిన ప్రగతి ఏమీ లేదు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 15వేల మందికిపైగా కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలిస్టర్ బట్టకు ప్రసుత్త మార్కెట్లో డిమాండ్ లేకపోవడం, ఇప్పటివరకు నేసిన వస్త్రాలు అమ్ముడుపోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేశారు. దీనికితోడు గత బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు సుమారు రూ. 250 కోట్లు ప్రభుత్వం నుండి రాకపోవడంతో చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కొద్దికాలం క్రితం ఇక్కడి టెక్స్‌టైల్ పార్కులో ఇదే సంక్షోభం ఎదురైతే ఆర్వీఎం వస్త్రాల ఉత్పత్తికి ఆదేశాలిచ్చింది ప్రభుత్వం. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే పని దొరుకుతుంది. కాగా సిరిసిల్లలో 90 శాతం వరకు ఉత్పత్తిచేసే పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి కార్మికులకు పూర్తిస్థాయిలో పనిలేకుండాపోయింది. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసుకోవడంతో, సిరిసిల్ల పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడం లేదు. మహారాష్ట్రలోని మాలేగాంలో తక్కువ ధరకు పాలిస్టర్ వస్త్రాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తదితర బడా వ్యాపారవేత్తలు అక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35 కోట్లకుపైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. ఒకవైపు కొనుగోళ్లు జరగక, మరోవైపు తెలంగాణ సర్కారు నుండి వస్త్రాల ఆర్డర్స్ లేకపోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభం లోనికి నెట్టివేయబడింది. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చేసే చీరల ఉత్పత్తిపై సిరిసిల్ల కార్మికులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సుమారు కోటివరకు చీరల ఉత్పత్తిలో 12వేల మంది ఇక్కడి కార్మికులకు ఐదు నెలలపాటు ఉపాధి పొందుతున్నారు. ఇందుకు గత ప్రభుత్వం మూడు వందల కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. వీటితోపాటు క్రిస్మస్, రంజాన్ పండుగలకూ ఆయా సామాజిక వర్గాలకు దుస్తులు పంపిణీ చేసేది సర్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగిస్తుందా? లేక రద్దు చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.



ఇక్కడి కార్మికులకు ఐదు నెలల వరకు ఉపాధి మినహా, ఈ చీరల వినియోగం శూన్యమనే విమర్శలున్నాయి. గతంలో జనవరిలో ఆర్డర్ ఇచ్చి, మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ పరిస్థితుల్లో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సాహసిస్తుందా అనే సందేహాలువ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో టెక్స్‌టైల్ తయారీలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి2017లో అప్పటిప్రభుత్వం 1,190 ఎకరాల్లో పత్తిని పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుకుశ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. దీని పెట్టుబడి సామర్థ్యం రూ.11,586 కోట్లుగా నిర్ణయించింది. ఇందుకోసం 3,400 కోట్లు పెట్టుబడితో దాదాపు 23,800 ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేశ, విదేశాలకు చెందిన 22 మంది పారిశ్రామికులతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది గత సర్కారు. కాని కార్యాచరణకు నోచుకోలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 సంవత్సరంలో 59.26 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆపెరల్ పార్క్ 88.74 ఎకరాలలో వీవింగ్ పార్కుకు శ్రీకారం చుట్టింది అప్పటి ప్రభుత్వం. ఇక్కడ కూడా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం పెట్టుకుంది. అయితే ఇవేమీ పూర్తికాకపోవడంతో లక్ష్యం నెరవేరలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పూర్తికి ఏం చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తినెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కుటీర పరిశ్రమగా చేనేత ఉండేది. అనేక కారణాలవల్ల ఈ పరిశ్రమ కుంచించుకుపోతుంది. ఇందులో నుండి ఇతర రంగాలకు వలసలు పెరుగుతుండగా కొత్తగా ఎవరూ ఇందులోకి వచ్చేందుకు సాహసించడం లేదు. చేనేత సహకార సంఘాలు కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ పోటీని తట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, బీమా లాంటి పథకాలు అమలు చేసినా, తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలేవీ ఇవ్వడం లేదు. 2017లో నేతన్నకు చేయూత స్కీమ్‌ను ప్రవేశపెట్టి అప్పటి సర్కార్ 2023 వరకు కొనసాగించింది. చేనేత కార్మికుడి ఉత్పత్తి వేతనంలో ఎనిమిది శాతం బ్యాంకులో జమచేస్తే రాష్ట్రప్రభుత్వం 16శాతం జమ చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.56.71 కోట్లు విడుదల చేసింది. దీంతోపాటు 36వేల మంది నేతన్నలకు ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసింది. అనేక పథకాలు రూపొందించి అమలు చేసినా, శాశ్వత ప్రాతిపదికన లబ్ధిచేకూరడం లేదు. ఇందుకు మూస ధోరణి వస్త్రోత్పత్తులే ఇందుకు కారణంగా చెప్పాల్సి వస్తుంది. మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత జౌళీ విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్‌ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది. ●

# మన విద్యావిధానంలో మార్పు రావాలి

ఎన్.సీతారామయ్య

ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేట్‌కు పట్టంకట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకుపాల్పడింది. దానికి కొద్దిరోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి)సమాచారం ప్రకారం 2022 లో దేశం మొత్తం మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటి తరం విద్యార్థులకు ఎందుకని చీకటి కుహరంగా మారుతుంది. ఇరవైయేళ్ల క్రితం ఇంతగా లేని ఆత్మహత్యలు ఇప్పుడెందుకు యేడాదికి వెయ్యికి పైబడి చోటు చేసుకుంటున్నాయి. దేశంలో వేళ్లూనుకున్న నయా ఉదారవాద ఆర్థికవిధానాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి. సమాజ ఉత్థాన పతనాలను చరిత్ర ఆటుపోట్లను వివరించి, ఆత్మస్థైర్యాన్ని పెంచే సామాజిక శాస్త్రాల బోధన అవసరమే లేదని తేల్చిపడేశాయి. తీవ్రమైన పోటీ, ఒత్తిడి గొప్ప ఫలితాలను ఇస్తాయన్న యాంత్రిక ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికి తోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరసనగళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీసింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటి నుంచో



ఉన్నప్పటికీ ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన ఆర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ కార్పొరేట్ చదువులతోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించడం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్యతరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల మీద క్షణక్షణం ఒత్తిడిని రాజేస్తున్నాయి. దీనికితోడు అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లలను నిరంతర ఒత్తిడితో బలి చేయడం తప్ప ఎక్కడా ఉత్తేజాన్నిచ్చే ఆటపాటల జాడ లేదు. సాధించి తీరాలనే పోటీ ఉపదేశాలు తప్ప వినోద వికాసాలకు విలువలేదు. మార్కులూ ర్యాంకుల లెక్కలతోనే విద్యాసంస్థల మూలమూలలూ పిక్కటిల్లుతున్నాయి. ఇలాంటి ఊపిరి సలపని పీడన వాతావరణంలో నిర్దేశిత లక్ష్యాలను చేరలేదనో, చేరలేమనో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలు ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద ఆర్థికవిధానాల చట్రాన్ని బద్దలుకొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి. ఆటలూ, పాటలతో కూడిన చదువు, తలకు, తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించడానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి. గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే. కానీ జీవితం వాటన్నింటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను ఆమూలాంగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నేటి విద్యార్థులకు అందుబాటులోకి రావాలి. దానికి తగ్గట్టుగా విద్య విధానం మార్పు రావాలి. తల్లిదండ్రుల తీరుమారాలి. ●

# డిజిటలైజేషన్‌తో ఎల్ఐసి వృద్ధి సాధించేనా?

జి. కిషోర్ కుమార్

దేశీయ పొదుపును ప్రోత్సహించడానికి, ప్రజల పొదుపుకు భద్రత కల్పించడానికి, జీవిత బీమా సౌకర్యాన్ని ఒక సామాజిక బాధ్యతగా, ప్రభుత్వం తరఫున సావెరిన్ గ్యారెంటీ ఇచ్చి ప్రీమియం రూపంలో పొదుపును సమీకరించడానికి, ప్రైవేట్ వ్యక్తుల మోసాలబారి నుండి ప్రజల సొమ్మును పరిరక్షించడానికి జీవిత బీమా రంగ జాతీయికరణ స్వాతంత్ర్యానంతరం ఆర్థికరంగంలో ఒక ప్రధానమైన మైలురాయి. ప్రభుత్వం జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలహీనపరిచే చర్యలకు ఉపక్రమిస్తున్న ప్రస్తుత తరుణంలో, జీవిత బీమా పరిశ్రమను జాతీయికరణ చేయవలసి వచ్చిన పరిస్థితుల నేపథ్యాన్ని చర్చించాల్సిన అవశ్యకత ఉంది. జనవరి 19వ తేదీన జీవిత బీమా రంగ జాతీయికరణ దినోత్సవంగా భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక రంగంలో నిర్వహించిన కీలకపాత్ర గుర్తుచేసుకోవడం ఎంతైనా ముదావహం. 19 జనవరి దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల వద్ద నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారతదేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు జనవరి 19, 1956 నుండి ఇప్పటివరకు ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడంలో ఎల్ఐసి కృతకృత్యమైనది. సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 67 సంవత్సరాలుగా జాతీయాకరణ లక్ష్యసాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 31, మార్చి 2023 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగానూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జ్‌లు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు. టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. 1956లో కేవలం ఐదు కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూ రెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ




నేడు జీవిత బీమా సంస్థ జాతీయికరణ దినోత్సవం

నియమాల ప్రకారం 100 కోట్ల పెట్టుబడిగా మార్పు చేసుకుంది. ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనేలక్ష్యంతో ప్రారం భమైన ఎల్ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత గ్రూపు ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది. 95 శాతం సర్‌ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన ఐదు శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో ఆరు దశాబ్దాలపైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది. ఎల్ఐసి 45,50,571.73 కోట్ల రూపాయల ఆస్తుల విలువను, 40,81,326.41కోట్ల లైఫ్ ఫండ్‌ను కలిగి ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ. ఎల్ఐసి ప్రతి సంవత్సరం సుమారు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ 43,97,205 కోట్లుగా నమోదుచేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. ఎల్ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 1,831.08 కోట్లు ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది. భారతదేశ బీమా రంగంలో ప్రైవేట్, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీపడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వరంగ ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్ఐసి మొత్తం ఆదాయం 7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లైయిములను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6శాతం డెత్ క్లైయిములను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ఎక్కువ మంది పట్టాదారులను కలిగి ప్రపంచంలోనే ఎల్ఐసి అతి పెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్ఐసి ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయికరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎల్ఐసి, ఎస్‌బిఐను దాటి అత్యంత విలువైన ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వ అంతిమ లక్ష్యం, ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే. 2047 నాటికి అందరికి జీవిత బీమా అందించాలనే పేరుతో డిజటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికంగా ఉపయోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ మూలధన అవసరాల మార్పులు, ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, డైరెక్ట్ మార్కెటింగ్ మోడల్స్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావడానికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రయత్నిస్తోంది. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయాకరణ ముందు పరిస్థితులకు తీసుకువెళ్లే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైనమొత్తం ఫిర్యాదులలో 50.41శాతం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినదే గమనార్హం. ●

# అత్యంత అవినీతిపరుడు అసోం సీఎం




## అసోం ప్రస్తుత సర్కార్ అవినీతిమయం

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ

**జోర్హట్(అసోం), జనవరి 18:** దేశంలో అత్యంత అవినీతిప్రభుత్వం, అవినీతి సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అస్సాంలో మాత్రమేనని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోంలో అత్యంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అలాగే అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం అని పేర్కొన్నారు. శివసాగర్‌జిల్లాలోని హాలోటింగ్ వద్ద తనను కలిసేందుకు వచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయ్‌యాత్ర నాగాలాండ్‌నుంచి అసోంలోకి ప్రవేశించింది. దేశంలో ప్రజాధనం దోపిడీచేస్తూ మతవిద్వేషాలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు రెచ్చగొడుతున్నాయని ఆయన అన్నారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో అసోం ప్రభుత్వ అవినీతి చిట్టాపై మాట్లాడతామని అన్నారు. తర్వాత జోర్హట్ జిల్లాలోని నకారాచి వద్ద దేబేరా పార్ వీధి సభలో కూడా రాహుల్ మాట్లాడారు. గిరిజనులకు ద్రోహంచేస్తున్నారని, తేయాకు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉంచేసారని, అస్సాంలోని స్వదేశీ తెగలకు సంబంధించిన సమస్యలను కావాలనే పక్కనపెట్టారని ఆరోపించారు. అస్సాంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికే ఎక్కువప్రాధాన్యం ఇస్తోందన్నారు.

వాస్తవానికి అస్సాం ముఖ్యమంత్రి అంత అవినీతి పరుడు మరెక్కడా లేరని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కుటుంబం మొత్తం అవినీతితో రాజ్యమేలుతున్నారన్నారు. ఆయన పిల్లలు, ఆయన ఆయన భార్య మొత్తం అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బుతో అసోం ప్రజలను కొనుగోలు చేయవచ్చని భావిస్తున్నారన్నారు.

అయితే అసోం ప్రజలు అంత తెలివితక్కువ వారు కాదని, వారికి వెలకట్టలేరని రాహుల్ స్పష్టం చేసారు. ఆయన చేపట్టిన న్యాయ్‌యాత్ర బస్సు టాప్‌నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ యువతకు రాష్ట్రంలో ఉపాధిలేక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగంతో భారత్ వికసించలేదని, అన్ని ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామని, చిన్నమధ్యతరహా పరిశ్రమలను పునరుద్ధరించి ఎక్కువ కొలువులు సృష్టిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే అసోం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకం దరఖాస్తులకోసం క్యూలలో నిలుచున్న మహిళలు రాహుల్‌గాంధీ కాన్వాయ్ అటుగా రాగానే క్యూలను వదిలేసి రాహుల్‌ను కలిసి కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. నకచారి ప్రాంతంలో భారీ సంఖ్యలో మహిళలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డగించి మరీ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

రాహుల్‌కూడా బస్సునుంచి బయటకు వచ్చి వారందరికీ అభినందనలు తెలిపారు. అనేకమంది రాహుల్ పాదాలను తాకేందుకు ముందుకువస్తే వారిని వారించారు. మహిళలు మొత్తంగా రాహుల్ గాంధీతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. వారి జీవనశైలి, స్థితిగతులగురించి రాహుల్‌గాంధీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఈ విడియోలను ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌పై పోస్టుచేయడంతో భారీ స్పందన వచ్చింది.



## అయోధ్య విశేషాలు



## గర్భాలయంలోకి చేరిన 'రామ్‌లల్లా'!

**అయోధ్య, జనవరి 18:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అనుబంధంగా ఏడురోజల పాటు సప్తాహకార్యాచరణ సాగుతోంది. అయోధ్య కమిటీ ఎంపికచేసిన 51 అంగుళాల రాముని విగ్రహాన్ని గురువారం తెల్లవారుఝామున క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. వేదమంత్రోఛ్ఛారణ, జైశ్రీరామ్ నినాదాలమధ్య ఆలయంలోనికి విగ్రహాన్ని చేరవేసారు. విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించే అవకాశం ఉందని శ్రీరామమందిర నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట వేడుకకు ముందువరకూ పూజాకార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రస్తుతం ఏడురోజుల పూజాసప్తాహం కొనసాగుతున్నట్లు తెలిపారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్‌చెక్కిన 51 అంగుళాల పొడవు 150 నుంచి 200 కిలోల బరువున్న రామ్‌లల్లా విగ్రహాన్ని అయోధ్య గర్భగుడిలో ప్రతిష్టాపన చేసేందుకు వీలుగా గర్భగుడిలోకి చేర్చే ప్రధాన ప్రక్రియ గురువారం ముగిసింది.

ఈనెల 21వరకూ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రాణప్రతిష్టరోజునకూడా కొన్ని కార్యక్రమాలుంటాయని ట్రస్ట్‌ప్రతినిధులు తెలిపారు. రామాలయంలో ప్రాణప్రతిష్ట మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం ఒంటిగంట లోపు ముగుస్తుంది. అంతకుముందు బుధవారం ప్రధాన విగ్రహం ప్రతీకాత్మక ప్రతిరూపాన్ని ఆలయంలోకి తెచ్చారు. కలశపూజనిర్వహించారు. ప్రస్తుతం 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్టకు సంబంధించిన క్రతువులు నిర్వహిస్తున్నారు.



## జమ్మూకాశ్మీర్‌లో పేలిన ల్యాండ్‌మైన్

### ఆర్మీ జవాన్ మృతి

**శ్రీనగర్, జనవరి 18:** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఒసి) సమీపంలో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టడంతో పేలుడు సంభవించి భారత ఆర్మీ జవాను ప్రాణాలు విడిచాడు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. రాజౌరీ జిల్లా నౌషేరాలో నియంత్రణ రేఖ వెంబడి సైనికులు పెట్రోలింగ్‌లో ఉండగా ఒక జవాను ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో ప్రమాదవశాత్తూ అది ట్రిగ్గర్ అయింది. దీంతో పేలుడు సంభవించడంతో ముగ్గురు ఆర్మీ జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఉధంపూర్‌లోని కమాండ్ ఆసుపత్రికి తరలించగా, ఒక సైనికుడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే మరణించిన జవాన్ వివరాలను భారత ఆర్మీ వెల్లడించలేదు.

## ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు

### అది ఆ రెండు దేశాల అంతర్గత వ్యహారం : భారత్



**న్యూఢిల్లీ, జనవరి 18:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడిన విషయం విదితమే. 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన రెండు స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులపై భారత్‌స్పందిస్తూ.. ఇది పూర్తిగా పాక్, ఇరాన్‌ల అంతర్గత వ్యవహారమని తెలిపింది. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని తేల్చి చెప్పిన విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకున్న చర్యలను అర్థం చేసుకోగలమని అన్నారు. అటు.. పాకిస్థాన్ కూడా ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేసింది. ఇరాన్ దాడుల్ని తీవ్రంగా పరిగణించిన పాక్.. ఇందుకు తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించినట్లుగానే క్షిపణి దాడులకు తెగబడింది. అయితే.. ఇరాన్‌లోని ఏడు ప్రాంతాల్లో బలూచ్ వేర్పాటువాద సంస్థలకు చెందిన శిక్షణ శిబిరాలే లక్ష్యంగా పాక్ దాడులు జరిపింది. అటు.. ఇరాన్ చేసిన దాడులకు నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాక్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో సంప్రదించేందుకు ఎన్నో మార్గాలు ఉండగా.. వాటిని కాదని ఇలా దాడులను ఎంచుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడింది.

మరోవైపు.. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్-అబ్దుల్లాహియా ఈ దాడులపై మాట్లాడారు. తమ దేశం 'ఇరానియన్ టెర్రరిస్ట్ గ్రూప్'ను లక్ష్యం చేసుకొని దాడులు చేసిందని.. సోదర దేశమైన పాకిస్థాన్ జాతీయుల్లో ఎవరినీ టార్గెట్ చేయలేదని స్పష్టత నిచ్చారు. కాగా.. ఇరాన్, పాక్ చేసుకున్న పరస్పర దాడుల్లో మొత్తం 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా.. అమెరికా, చైనా దేశాలు సైతం ఈ దాడులపై స్పందించాయి. ఇరాన్ మూడు దేశాల సార్వభౌమ సరిహద్దులను 48 గంటల్లో ఉల్లంఘించిందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది. చైనా మాత్రం తటస్థ వైఖరిని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతను పెంచే చర్యలను నివారించాలని, తమ తమ ప్రాంతాలను శాంతియుతంగా ఉంచాలని ఇరుపక్షాలను కోరుతున్నామని చెప్పుకొచ్చారు.



## అయోధ్య ప్రారంభోత్సవం కోసం మోడీ అనుష్ఠానం ఇదే

**న్యూఢిల్లీ:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ అనుష్టానం పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నేలపై నిద్రపోతున్నారు.సాత్విక ఆహారం తీసుకోవడం కేవలం కొబ్బరి నీళ్లమాత్రమే తాగుతున్నారు. ఉదయం లేవగానే యోగా, వ్యాయామం ధ్యానం చేస్తూ గడుపుతున్నారు.'అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్ను పుట్టించిట్లుగా భావిస్తున్నాను. ఈ ఘట్టం మనసును ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది.నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నారు అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచానికీ పవిత్ర సందర్భం' అని ప్రధాని మోడీ తెలిపారు.జనవరి 22న అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగనుంది.దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రధానితోపాటుగా దేశ విదేశాల నుండి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. ఆలయాన్ని నిర్మించిన కార్మికులు కుటుంబాలకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.వారిలో సామాన్యల నుంచి దేశాధినేతలున్నారు.

## కృత్రిమ మేధలో ఐదు లక్షలమందికి టిసిఎస్ శిక్షణ




**న్యూఢిల్లీ, జనవరి 18:** ఐటిసేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మొత్తం వర్క్‌ఫోర్స్‌కు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఐదు లక్షలమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చి ప్రస్తుత అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. టిసిఎస్ ఇప్పటికే 250కిపైగా జనరేటివ్ కృత్రిమ మేధ ప్రాజెక్టుల్లో ఉంది. ప్రపంచంలోనే ఏకైక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణపొంది ఇంజనీర్ల సంస్థగా తయారుచేయాలని చూస్తోంది ఇప్పటికే టిసిఎస్ 1.50 లక్షలమంది ఉద్యోగులకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చింది. ఏడునెలల కాలంలోనే ఉద్యోగులకు ఈ విభాగంలో తర్ఫీదునిచ్చింది. టిసిఎస్ ఇటీవలే ఇందుకోసం ఎఐ ఎక్స్‌పీరియన్స్‌జోన్‌ను ప్రకటించింది. ఈ జోన్‌లో ఉద్యోగులు, అభ్యర్థులకు అభ్యాసపూర్వక శిక్షణతోపాటు వివిధ మేజర్ సంస్థలనుంచి వచ్చే ఆఫర్లలోకూడా అభ్యర్థులకు చేయూతనిస్తుంది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలనుంచి వచ్చే ఆఫర్లపరంగా ఇంజనీర్లకు పలు సూచనలు మార్గదర్శకాలతోపాటు తర్ఫీదు నిస్తుందని టిసిఎస్ ఎఐక్లౌడ్‌యూనిట్ హెడ్ శివగనేశన్ తెలిపారు. పారిశ్రామిక, ఐటి కార్పొరేట్ రంగంలో కృత్రిమ మేధకు అపార అవకాశాలున్నాయని అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభ్యాసపూర్వక శిక్షణ తర్ఫీదుతో ఇంజనీర్లను తయారుచేస్తున్నట్లు తెలిపారు. వర్క్‌ఫోర్స్‌కు ముందు శిక్షణ ఇవ్వడం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకుపోవడం వంటి అంశాలపై కీలక శిక్షణ ఇస్తోంది. జనరేషన్ అడాప్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై గడచిన ఏడునెలలుగా 1.50 లక్షలమందికి శిక్షణ ఇచ్చినట్లు శివగనేశన్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవం ఉన్న వర్క్‌ఫోర్స్ సంస్థగా టిసిఎస్‌ను రూపొందించనున్నట్లు టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ అధికారి హారియరిక్ విన్ తెలిపారు.

## రామమందిర వేడుక సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే హాలిడే

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరో నాలుగు రోజుల్లో ప్రాణప్రతిష్ట నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ వేడుక దృష్ట్యా జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సగం రోజు మాత్రమే పనిచేస్తాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ప్రకటించింది. రామ్ లల్లా ప్రాణప్రతిష్ట వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా దేశంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు జనవరి 22న మధ్యాహ్నం 2.30 వరకు మూసిఉంటాయి అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత శాఖ పేర్కొంది. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రోజు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## 'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

### సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు



**న్యూఢిల్లీ, జనవరి 18:** కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితో పాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోద్రుదా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. బిస్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యచేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈకేసులో 11 మంది దోషులు 15 యేళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం కొన్ని కథనాలు వెలువడ్డాయి.

## ప్రధానిమోడీ పర్యటనకు 22 వేలమందితో బందోబస్తు

**చెన్నై, జనవరి 18:** ప్రధానిమోడీ పర్యటనకోసం గ్రేటర్ చెన్నై నగర పోలీసులు 22 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. శుక్రవారం ప్రధానిమోడీ చెన్నై పర్యటనకు వస్తున్నారు. ఆరవ ఖేలో ఇండియా యువ క్రీడోత్సవాలను ప్రారంభిస్తారు. పెరియామెట్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ క్రీడలనుప్రారంభిస్తారు. గ్రేటర్‌చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్‌రాథోర్ ప్రత్యేక భద్రతా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్‌యూనిట్లు, సాయుధ రిజర్వు, కమాండో ఫోర్స్, పోలీస్ సిబ్బందిని మోడీ పర్యటన బందోబస్తుకు వినియోగిస్తున్నారు. వీటితోపాటు తమిళనాడు స్పెషల్‌పోలీస్ సిబ్బందిని కూడా బందోబస్తుకు నియమించారు.


ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు రాథోర్ చెప్పారు. నగరంలో మోడీ పర్యటన రూటులో రెడ్‌జోన్లను కూడా గుర్తించారు. అలాగే కొన్ని ముఖ్య కీలకకేంద్రాలను కూడా గుర్తించి ఆప్రాంతాల్లో స్లోఫ్లైడ్రోన్ జోన్‌లుగా ప్రకటించారు. ఇతర వైమానిక ఉపకరణాలు ఏవీకూడా మోడీ పర్యటన ఆసాంతం ఎగరకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటే ప్రధాని మోడీ అక్కడ పార్టీ పరమైన సమావేశంలోకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## ఇండిగో,ముంబయి ఎయిర్‌పోర్టులకు భారీ జరిమానా

**ముంబయి,జనవరి 18:** విమానం ఆలస్యం కావడంతో ప్రయాణీకులురన్‌వే పక్కనే నేలపై కూర్చుని భోజనం చేసిన ఘటనలో ఇండిగో విమానయాన సంస్థ, ముంబయి ఎయిర్‌పోర్టుపై డైరెక్టరేట్‌జనరల్ కార్యాలయం సివిల్‌ఏవియేషన్ సెక్యూరిటీ ఆగ్రహం వ్యక్తంచేసాయి. అంతేకాకుండా అటు ముంబయి ఎయిర్‌పోర్టు, ఇటు ఇండిగో విమానయాన సంస్థకు జరిమానా విదించాయి. ప్రయాణీకుల అసహనానికి కారణమైన ఇండిగో సంస్థపై రూ.1.5 కోట్ల జరిమానా, ముంబయి ఎయిర్‌పోర్టుకు 90 లక్షల రూపాయల జరిమానాలు విధించాయి. జనవరి 15వ తేదీన గోవానుంచి బయలుదేరిన విమానం ఢిల్లీకి వెళ్లాల్సిఉంది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పొగమంచుకారణంగా ఢిల్లీకి బదులు ముంబయిలో దిగింది. చాలాసేపు విమానంలోనే వేచి ఉన్న ప్రయాణీకులు విసిగిపోయి కిందకు దిగొచ్చి రన్‌వేపక్కనే కూర్చుని భోజనాలుచేసారు. ఈ ఘటనను పౌరవిమానయానశాఖ సీరియస్‌గా తీసుకుంది,. రన్‌వేపై ప్రయాణీకుల కదలికలను నియంత్రించకుండా ముంబయి ఎయిర్‌పోర్టు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపించారని డిజిసిఎ ఆగ్రహం వ్యక్తంచేసింది.

## జాంబియాలో కలరా విజృంభణ

### 400 మంది మృతి, 10వేల మందికి సోకిన వ్యాధి



**లుసాకా, జనవరి 18:** ఆఫ్రికా దేశం అయిన జాంబియా కలరా విజృంభణతో వణికిపోతోంది. రోజురోజుకు కలరావ్యాధి వ్యాప్తి ఎక్కువ కావడంతో అక్కడి ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కలరా సోకిన వారి సంఖ్య ఆ వ్యాధి సోకి చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం అక్కడ తీవ్ర సంచలనంగా మారుతోంది. తాజాగా విస్తరిస్తున్న కలరా కారణంగా జాంబియాలో మృతిచెందిన వారి సంఖ్య 400 దాటింది. మరో 10 వేల మందికి సోకినట్లు జాంబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు. కలరా భయంతో జాంబియాలోని పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం కట్టడి చర్యలను ముమ్మరం చేసింది. గతేడాది అక్టోబర్ నెలలో జాంబియాలో కలరా వ్యాప్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆ దేశంలో 412 మంది మరణించగా 10,413 కేసులు నమోదయ్యాయి.

దేశంలోని సగం జిల్లాలు, 10 ప్రావిన్సుల్లోని తొమ్మిదింటిలో కలరాను కనుగొన్నట్లు జాంబియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2 కోట్ల జనాభా ఉన్న జాంబియాలో రోజుకు 400 కంటే ఎక్కువ కలరా కేసులు నమోదవుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే జాంబియాలో కలరాని నివారించేందుకు సామూహిక టీకా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. దీంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. కలరా సోకి తీవ్ర అవస్థలు పడుతున్న రోగులకు దేశ రాజధాని లుసాకాలో ఉన్న భారీ ఫుట్‌బాల్ స్టేడియంలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసింది. బాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సోకితే తీవ్రమైన డయేరియాకు కారణం అవుతుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 2023 ప్రారంభం నుంచే మలావీ, మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాల్లో కలరా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో అతీ తీవ్రమైన కలరా వ్యాప్తి 2023లో మలావీ దేశంలో అత్యంత దారుణంగా ఉందని గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నైజీరియా, ఉగాండా, దేశాలతో పాటు మరో 30 దేశాలు గత కొన్ని యేళ్లుగా కలరా విజృంభణకు గురయ్యారని తెలిపింది. ఎన్నోసార్లు కలరా వ్యాప్తి చెందింది. అయితే ఇందులో ఎక్కువ కేసులు రాజధాని లుసాకాలోనే నమోదు కావడం సంచలనంగా మారింది. 60 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఫుట్‌బాల్ స్టేడియాన్ని జాంబియా ప్రభుత్వం తాత్కాలిక ఆసుపత్రిగా మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి జాంబియాకు దాదాపుగా 14 లక్షల కలరా డోసుల వ్యాక్సిన్ అందింది. త్వరలోనే మరో 2 లక్షల డోసులు వస్తాయని జాంబియా అధికారులు అంచనావేస్తున్నారు.

## శ్రీనగర్ కాల్పులకు యాసిన్‌మాలిక్ పర్యవేక్షణ

### ఢిల్లీకోర్టులో జెకెఎల్ఎఫ్ నేతను గుర్తించిన ప్రత్యక్ష సాక్షి



**న్యూఢిల్లీ, జనవరి 18:** జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 1990లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిపై జరిగిన కాల్పుల్లో వేర్పాటు వాద నాయకుడు యాసిన్‌మాలిక్ ఉన్నాడని నాటి సంఘటన ప్రత్యక్ష సాక్షి కోర్టులో వాంగ్మూలం ఇచ్చాడు. ఐఎఎఫ్ అధికారి రవిఖాన్ మరో ముగ్గురు ఆనాడు యాసిన్ జరిపిన కాల్పుల్లో మృతిచెందారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1990 జనవరి 25న యాసిన్ మాలిక్ రావల్పోరా ప్రాంతంలో ఈ కాల్పులకు తెగబడినట్లు తేలింది. ఐఎఫ్ సిబ్బందిలో ఒకరయిన రాజ్‌వర్ ఉమేశ్వర్ సింగ్‌మాలిక్‌ను గుర్తుపట్టాడు. సిబిఐ విచారణలోభాగంగా వర్చు వల్‌గా జరిపిన విచారణలో యాసిన్‌మాలిక్‌ను గుర్తించినట్లు తేలింది. మాలిక్‌ను 2018 నుంచి ఢిల్లీలోని తీహార్‌జైలులోఉంచారు. యాసిన్ మాలిక్ ఆధ్వర్యంలోని ఉగ్రవాదుల బృందం ఐఎఫ్ సిబ్బందిపై కాల్పులుజరిపారు. ఈదాడిలో నలు గురుచనిపోగా 22మంది తీవ్రగాయాలపాల య్యారు.

ఆనాడు జెకెఎల్ఎఫ్ నేతగా యాసిన్ మాలిక్ కొనసాగాడని తేలింది. 1990లో మాలిక్‌ను అరెస్టుచేసారు. సిబిఐ అదే ఏడాది ఆతనిపై ఛార్జిషీటు నమోదుచేసింది. ఆ తర్వాత విచారణ జరగలేదు. 1994లో ఈ మాలిక్ విడుదలయ్యాడు. హైకోర్టు ఆయనపై విచారణకు స్టే ఇచ్చింది. ఆ తర్వాత మాలిక్ జెకెఎల్ఎఫ్‌ను చీల్చి అహింసావాద విభాగానికి నాయకుడిగా వచ్చాడు.సంస్థ వ్యవస్థాపకుడు అమానుల్లాఖాన్ మాత్రం హింసాత్మక విభాగానికి నాయకుడుగా కొనసాగాడు.



# దేశంలోనే సంక్షేమపాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

## టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## చంద్రబాబు సమక్షంలో పలువురు నేతలు పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి స్మృతికి నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ఒకే ఒక జీవితం,. రెండు తిరుగులేని చరిత్రలు, కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు.. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని టిడిపిజాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేఊమాన్ని అందించిన మానవతావాది అన్నారు. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.. పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయటమే మన కర్తవ్యం కావాలన్నారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. తిరిగి రామరాజ్య స్థాపనకు ఎన్టీఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలి అని అన్నారు.. అందుకే తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా.. అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా..తాను ' రా కదలిరా' అని పిలుపునిచ్చానన్నారు. తెలుగు ప్రజలారా రండి..ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం.. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పిద్దామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టిడిపిలో చేరారు.. పార్టీకేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వేకోడూరు వైకాపా నేత ముక్కా రూపానందరెడ్డి, , చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, శ్రీకాకుళంకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికిచెందిన పివి పవన్‌కుమార్‌రెడ్డి, మడకశిరకు చెందిన యంవి రమేష్‌రెడ్డి తదితరులు టిడిపిలోచేరారు.. వీరికి చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానింఆరు.. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లారు.. రక్తదాతలను అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోతుంటే ప్రాణాలతో బయటపడ్డ శతాధిక గిరిజన వృద్ధురాలు



**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో ఈనెల 16 తేదీ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కతనపల్లిముసలయ్య అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు సర్వం కాలిపోయింది. ఈఇంటిని చేర్చి ఉన్న ఒక పాకలో నడవలేని స్థితిలో ఉన్నముసలయ్య మేనత్త గర్రి నూకాలమ్మ (120)సం. అనే శతాధిక వృద్ధురాలు ప్రాణాలతో బయట పడింది. చుట్టూ దట్టమైన పొగలో మంటలు అందరూ నిద్రలోకి చేరుకునే సమయంలో ఈప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన వృద్ధురాలు పాకుతూ బయటకు వచ్చింది. అప్పటికే కుడి కాలు మంటల వల్ల గాయమైంది. కతనపల్లి ముసలయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, వైసిపి పార్టీ శ్రేణులు రూ.17 వేలు నగదు,బియ్యం , కూరగాయలు, వస్త్రాలు, పాత్రలను గురువారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఆద్వర్యంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, పార్టీ శ్రేణులు అందించారు,

## కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసన దీక్ష

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై హత్యాయత్నం చేసిన కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వాలని,సీఎం జగన్ కోర్టు వచ్చి సాక్ష్యం చెప్పాలని కోరుతూ అతని తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసనదీక్షను చేపట్టారు. వారు విజయవాడ గాంధీనగర్ వద్ద ధర్నా చౌక్‌లో నిరసన చేపడతామని ప్రకటించినా,పోలీసులు అనుమతినివ్వకపోవడంతో వారి నివాసగృహంలోనే ఆందోళన చేపట్టారు. అయిదేళ్ళ తన కుమారుడికి జైలు రిమాండ్‌లో ఉంటున్నా,ఆతని బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.

## రాష్ట్రంలో విద్యాసంస్థలకు 22న అధికారిక సెలవు ప్రకటించాలి : బిజెపి నేత దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విజయవాడలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు.ఆ సందర్భంగా శెలవు ప్రకటించినట్లే ఈ నెల 22వ తేదీన ఒక అద్భుతమైన ఘట్టం అయోధ్యలో ఆవిష్కృతం అంవుతుందని, రామమందిరం ప్రారంభంతో భారతీయుల దశాబ్దాల కల అన్నారు. నెరవేర బోతోందని రూ.22న బాలరామని విగ్రహ ప్రతిష్ట నిర్వహించబోతున్నారని అన్నారు. గురువారం అమరావతిలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 21వ తేదీ వరకు మాత్రమే సెలవు ప్రకించారని, 22వ తేదీన దేశం మొత్తం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా ఆ రోజు సెలవు ప్రకటించలేదని విమ ర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావి ష్కరణ వల్ల 21వ తేదీన వరకు సెలవు ఇవ్వడాన్ని బిజేపీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని పురం దేశ్వరి అన్నారు.



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రధాని మోదీ చేయూత ఇచ్చారన్నారు. 22 బాలరాముని ప్రతిష్ట కార్యక్రమం వీక్షించేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 21వ తేదీ వరకు మాత్రమే జగన్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడం వెనక ప్రభుత్వం దురుద్దేశం ఉందని అర్థమవుతోందన్నారు.రు.22న కూడా సెలవు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఆ రోజు సెలవు ఇవ్వలేదని ఆరోపించారు.

## కోట్లాది హృదయాల్లో కొలువైన కారణ జన్ముడు ఎన్టీఆర్ :నారా లోకేష్ రక్తదానం



**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** కోట్లాది హృదయాల్లో కొలువైన కారణజన్ముడు ఎన్టీఆర్ అని, ఆయన వర్ధంతి పురస్కరించుకుని నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత మాజీ మంత్రి ఎమె స్సెన్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో లోకేష్ రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు పార్టీ ప్రముఖులతోపాటు మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా

# నేడు ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,జనవరి 18,ప్రభాతవార్త** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు జరుగనున్న సామాజిక న్యాయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవ సభ కార్యక్రమం సందర్భంగా బెజవాడ నగరంలో ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. నేటి ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు హైదరాబాద్ నుండి విశాఖ వైపుకు వెళ్ళే భారీ మధ్యతరహా రవాణా వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,నూజివీడు, హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళిం చబడతాయని, విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ,మధ్యతరహా రవాణా వాహనాలు హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,అవనిగడ్డ,రేపల్లె, చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయన్నారు. గుంటూరు నుండి విశాఖ వైపుకు వెళ్ళే వాహనాలు బుడంపాడు వద్ద నుండి తెనాలి,వేమూరు,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు మళ్ళించబడతాయన్నారు. చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు భారీ,మధ్యతరహా వాహనాలు బాపట్ల జిల్లా మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ, నడికుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్ వైపుకు మళ్ళించబడతాయన్నారు. బెజవాడ నగరంలో నేటి ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగ్,బెంజి సర్కిలు పాత ఫ్లైఓవర్ మీదుగా పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,రామవరప్పాడు రింగ్,బెంజిసర్కిల్ పాత ఫ్లై ఓవర్ మీదుగా పియన్‌బియస్‌కు వెళ్ళాలన్నారు పియన్‌బిఎస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్‌టియస్ రోడ్డులో శారదా కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలన్నారు. పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్లే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ఆర్టీసి జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,సీతన్నపేట గేటు వద్ద బిఆర్‌టియస్‌రోడ్డు మీదుగా పడవల రేవు,గుణదల,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులు బెంజి సర్కిలు నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు. పియన్‌బియస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మధ్య గేటు నుండి రాజీవ్ గాంధీ పార్కు,కనకదుర్గా ఫ్లైఓవర్-స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు. బెంజి సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నుండి బెంజి సర్కిలు వరకు బందరు రోడ్డుపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలు అనుమతించబడవు. అదే విధంగా రూట్ నెం.5లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని పేర్కొన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డు,సీతారామపురం సిగ్నల్ జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ వరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన వాహనాలను అనుమతించమన్నారు. శిఖామణి సెంటర్ నుండి వాటర్ ట్యాంకు రోడ్డు లోకి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని స్పష్టం చేశారు.

## అంబేద్కర్ స్మృతివనం ప్రారంభించే అర్హత సిఎం జగన్‌కు లేదు

### - పిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళపైగా దళితులకు తీరని అన్యాయం చేసి,వారి జీవితాలను ఛిన్నాభిన్నంచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రారంభించే అర్హత లేదని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ధ్వజమెత్తారు. దళితుల మార్గదర్శకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే నైతికత కూడా లేదన్నారు. అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు విరుద్ధంగా సిఎం జగన్ రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్‌సిల అభ్యున్నతికోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం నిజం కాదా అని ప్రశ్నించారు.గురువారం తిరుపతిలో పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరచిట్టిబాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీల సంక్షేమానికి సక్రమంగా విని యోగించి ఉంటే వారి జీవి తాలు బాగుపడేవన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పెట్టి ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా, దళితులకు రుణాలు ఇవ్వ కుండా వారి అభివృద్ధిని అడ్డు కున్నది జగన్ కాదా అని నిల దీశారు. రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పి,

సొంతపార్టీ లోని కొంతమంది ఎస్సీ ఎమ్మెల్యేలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా చివరికి వారితో మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదన్నారు. ఎస్‌సిల అభిప్రాయాలు పరిగణలోనికి తీసుకోకుండా మరో నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలను మార్చడం సబబేనా అని విమర్శించారు.

## భూగర్భ జల గణన అధికారిపై హత్యాయత్నం

### అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు చేసిన దివ్యాంగుల సంఘం నాయకులు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయానికి కూత వేటు దూరంలో జిల్లా స్థాయి అధికారిపై బుధవారం రాత్రి హత్యాయత్నం జరగడం కలకలం రేపింది. పోలీసులు అందించిన మేరకు వివరాల ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి 10:00 గంటల సమయంలో బయట పనులు ముగించుకొని ఇంటిలోపలికి వెళుతున్న సమయంలో అప్పటికే అక్కడ వేచి చూస్తున్న కొందరు గుర్తు తెలియని దుండగులు మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. దీంతో దుండగుల దాడిలో గాయపడ్డ రాజశేఖర్ తన మిత్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై వెంటనే స్పందించిన పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే దుండుగులు అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడ్డ రాజశేఖర్ రెడ్డిని ప్రథమ చికిత్స నిమిత్తం పుట్టపర్తి పట్టణంలోని సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భూగర్భ జలాల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై గతంలో ఒక సారి దాడి జరగగా, తనకు ప్రాణహాని ఉందని, డిసెంబర్‌లో జిల్లా పోలీసు అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. తన కుటుంబ సభ్యులు, తన శాఖ పై అధికారులే తనను హతమార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ దిశగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మరో మారు ఈ దాడి జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనపై గురువారం అర్బన్ సిఐ కొండారెడ్డి మాటాల్డఉతూ, రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్ద సిసి టివి ఫుటేజీ ఆధారంగా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు. అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు భూగర్భ జల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై దాడి చేసిన దుండగులను త్వరగా అరెస్ట్ చేయాలని, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణుకు ఫిర్యాదు చేశారు.

## దుర్గమ్మకు వెండి కానుకలు విరాళం

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు భక్తులు రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లను హుండీలలో సమర్పించుకున్నట్లు ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. గురువారం ప్రారంభించిన హుండీలెక్కింపుల్లో మొదటిరోజు ఈ కానుకలు నగదు రూపంలో లభించాయన్నారు. ఇక బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజిలు చొప్పున భక్తులు దుర్గమ్మకు కానుకలుగా సమర్పించుకున్నారని ఇఒ పేర్కొన్నారు. ఈ లెక్కింపులలో ఇఓతో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఏఇఓలు, దేవదాయ శాఖ ఏసి శాంతి, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో వినియోగం నిమిత్తం పలువురు భక్తులు గురువారం వెండి కానుకలను సమర్పించుకున్నారు. గుంటూరుకు చెందిన జి నారాయణ తీర్థ 585 గ్రాముల వెండి బిందెను దేవదాయ శాఖ సహాయ కమీషనర్ శాంతి దా ్వరా దేవస్థానానికి అందజేశారు. అలాగే ఉంద్రాజవరంకు చెందిన కె శ్రీకాంత్ మరియు కుటుంబసభ్యులు 3495 గ్రాముల బరువైన 6 వెండి దిమ్మెలను, వెండి బూందీని ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు దుర్గమ్మదర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.



వెండి కానుకలను దేవదాయ సహాయ కమీషనర్ శాంతికి అందజేస్తున్న దాతలు

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠతో చరిత్రలో చిరస్థాయిగా జగన్ - ఎంపి కేశినేని నాని

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** నగరం నడిబొడ్డున సకల జనుల ఆశాకిరణం అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సీఎం జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) పేదవర్గాలన్ని సంక్షేమ ఫలాలను అందుకోవాలని,వివక్షలేని,వర్గ రహిత సమాజం రావాలని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించారన్నారు.ఆయన బాటలోనే ఏపీ సీఎం జగన్ నడుస్తున్నారు.అంటరానితనం,కుల వివక్షపైన అంబేద్కర్ పోరాటం చేసారు.పేదలను ఉన్నత స్థాయిలో ఉంచాలని ఆశించే నాయకుడు సీఎం జగన్ అన్నారు.విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై చంద్రబాబు రాజకీయం చేస్తున్నాడన్నారు.ఇది టీడీపీ నేతకు సమంజసం కాదన్నారు.చంద్రబాబు బలహీనవర్గాలకు ఏమీ చేయడం,రాజ్యాంగ నిర్మాతను గౌరవించడం తెలియదన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విగ్రహం విషయంలో అడ్డగోలుగా మాట్లాడితే తాను సహించనన్నారు.ఆయన చిట్టా విప్పుతే,చాలా నష్టపోతారని హెచ్చరించారు.కేశినేని నాని శుక్రవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కృతమవుతున్న సందర్భంగా గురువారం సంబంధిత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహం విజయవాడలో ఆవిష్కరిస్తున్నారు.సీఎం జగన్ ఆలోచనలకు స్ఫూర్తి అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ ఆశించినట్లు వివక్షలేని సమాజం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.పేదలను ఉన్నతస్థాయిలో ఉంచాలని తమ నాయకుడు,సీఎం జగన్ ఆచరణీయ కృషి చేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## అయోధ్యకు లక్ష చిన్నలడ్డూలు - 350 బాక్సుల్లో తరలింపు



తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి దేశంలో మరో ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహప్రతి ష్ఠాపన మహోత్సవాన భక్తులకు లడ్డూప్రసా దాలు అందించేందుకు తిరుమల తిరుపతి దేవ స్థానం ఏర్పాట్లు చేసింది. 25గ్రాముల బరు వుతో ప్రత్యేకంగా తయారుచేసిన ఈ లక్ష లడ్డూలు అయోధ్యకు సిద్ధమయ్యాయి. రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరయ్యే భక్తులకు తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా అందించనున్నారు. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ -1లో 350మంది శ్రీవారి సేవకులు ఈ లడ్డూల తయారీలో పాల్గొన్నారు. ఈ లడ్డూలను 350 బాక్సుల్లో అయోధ్యకు పంపుతున్నారు. 22వతేదీ సోమవారం అయోధ్యనగరంలో 500 సంవత్సరాల నిరీక్షణకు ,ఉత్కంఠకు తెరపడేలా శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం వేళ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా లడ్డూలు అందించేలా చూస్తున్నారు. పవిత్రంగా, గోవింద నామంతో భక్తితో చేపట్టిన చిన్న లడ్డూల తయారీలో డిప్యూటీ ఇఒ (జనరల్) శివప్రసాద్, పోటూ ఎఇఒ శ్రీనివాసులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10నుండి దేవునిగడప లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా వైఎస్ఆర్ జిల్లా దేవునికడపలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 10వతేదీ నుండి 18వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 9వతేదీ శుక్రవారం సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 15వతేదీ ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరగనుంది. 300 రూపాయలు చెల్లించి ఇద్దరు గృహస్థభక్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. 19వతేదీ సాయంత్రం 6గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. దేవుని కడప ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం,రాత్రి పెద్దశేషవాహనం, 12వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహవాహనం, 13వతేదీ ఉదయం కల్పవృ క్షవాహనం, రాత్రి హనుమంతవాహనం, 14వతేదీ ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి గరుడవాహనం, 15వతేదీ ఉదయం కల్యాణోత్సవం,రాత్రి గజవాహనం, ఫిబ్రవరి 16న ఉదయం రథోత్సవం, రాత్రి ధూళివాహనం, 17న ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వవాహనం, 18వతేదీ ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజా వరోహణంతో ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం,రాత్రి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, భక్తిసంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### టిటిడి బోర్డు మాజీ సభ్యుడు శివకుమార్





**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు టిటిడి మాజీ బోర్డు సభ్యుడు శివకుమార్ తెలిపారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే గురువారం ఉదయం శ్రీవారిని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు.

## వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆకాంక్షలు ఫలించాలి టిఆర్‌ఎస్ ఎంపి రంజిత్‌రెడ్డి

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందని, ప్రజలు తీర్పు మరోలా జరిగిందని తెలంగాణా ఎంపి రంజిత్‌రెడ్డి తెలిపారు. రానున్న ఎంపి ఎన్నికల్లోనూ ప్రజలు మద్దతునిచ్చే పార్టీనే గెలుస్తుందని,అయితే ప్రజల ఆకాంక్ష ఎలా ఉంటుందనేది తెలుస్తుందన్నారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతిలో బోగస్ ఓట్లకు ఎఫిక్ కార్డుల డౌన్‌లోడ్, మార్ఫింగ్ పాపం ఎవరిదీ!? - టిడిపి నేతల నిరసన



**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో రెండుసంవత్సరాల క్రిందట జరిగిన తిరుపతి ఎంపి ఉప ఎన్నికల సమయంలో భారీగా బోగస్ ఓట్లు చేర్చి అధికార పార్టీ అభ్యర్థి గెలుపుకు సహకరించిన అధికారులు నేడు తగిన శిక్షఅనుభవించాల్సిందేనని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. తిరుపతి ఎంపి ఉప ఎన్నికల సమయంలో ఎఫిక్ కార్డులు అక్రమంగా డౌన్‌లోడ్ చేసి, వాటిని మార్ఫింగ్ చేయడం, దొంగ ఓట్ల వ్యవహారంపై అప్పటి తిరుపతి కమిషనర్ ,ప్రస్తుత అన్నమయ్యజిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషను బాధ్యుడ్ని చేసి ఈసి చర్యలు తీసుకుందన్నారు. కమిషనర్ ఐడితో వేలసంఖ్యలో ఎఫిక్ కార్డుల్ని డౌన్‌లోడ్ చేయించిన వైసిపి నేతలు ఎవరనేది వెలుగులోకి రావాలని, అందుకు సహకరించిన ఇంకా కొంతమంది అధికారులు కూడా ఈసి విచారణలో తేలాలని టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్,ఆర్‌సి మునికృష్ణ, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, కంకాణాల రజినీకాంత్‌నాయుడు, సురేంద్ర కుమార్ వట్టికుంట చిన్నబాబు తదితరులు డిమాండ్ చేశారు. తిరుపతిలో ఇప్పుడు ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి దొంగ ఓట్లు నమోదుపై కూడా విచారణ చేయాలని, ఓటరుగా నమోదైన వారి ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసి 2024 జనవరి ముసాయిదాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



గురువారం న్యూఢిల్లీలో పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

# థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.5607 కోట్లు

## మూడుదేశాలతో ఆరోగ్య ఉత్పత్తుల వాణిజ్య ఒప్పందం

## 16వ ఆర్థిక సంఘంలో మూడు కొత్త కొలువులకు ఆమోదం

## మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు

**న్యూఢిల్లీ, జనవరి 18:** మహానది బొగ్గుక్షేత్రాలకు అనుసంధానంగా రెండు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఆమోదం తెలిపింది. ఈ రెండు యూనిట్లనుంచి మొత్తంగా 2260 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్రధానిమోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో గురువారం ఇందుకోసం 5607 కోట్లరూపాయలు కేటాయించేందుకు ఆమోదించింది. ఆగ్నేయబొగ్గుక్షేత్రాలసంస్థ ఎస్ఇసిఎల్, ఎంపిపిజిసిఎల్ సంయుక్త సహకారంతో 660 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను నిరిమించేందుకు నిర్ణయించింది. అదేవిధంగా మహానది కోల్‌ఫీల్డ్స్ సంస్థకూడా రెండు 800 మెగావాట్ల థర్మల్ పవర్‌ప్లాంట్లను మహానది బేసిన్‌పవర్ లిమిటెడ్‌కు అనుబంధంగా నిర్మించనున్నాయి. ఇందుకోసం ఈక్విటీ మూలధనం 823 కోట్లు ఎస్‌సిసిఎల్ అందిస్తుంది. ప్రాజక్టు నిర్మాణ వ్యయం 5600 కోట్లుగా అంచనావేసారు. అలాగే మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంటక్ థర్మల్ విద్యుత్ స్టేషన్‌వద్ద ఎంపంపిజిసిఎల్, ఎస్ఇసిఎల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుచేస్తారు. ఇందుకోసం కేబినెట్ 4784 కోట్ల ఈక్విటీ మూలధనం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఒడిశాలోని సుందర్ ఘర్ జిల్లాలో ఈప్లాంట్ ఏర్పాటుచేస్తారు. ఒడిశాలో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టుకు సుమారు 15,947 కోట్ల మూలధన వ్యయం ఉంటుందని కేబినెట్‌లో తెలిపారు. ఎంబిసిఎల్, ఎసిఇఎల్ ప్రత్యేకప్రయోజన వాహికకు ఈ రెండు సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్‌ప్లాంట్లను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపారు. కోల్‌ఇండియా లిమిటెడ్‌కు 30శాతం కంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టేందుకు అనుమ తినిచ్చారు. ఈ రెండు ప్రాజెక్టుల్లో కూడా కోల్‌ఇండియా భాగస్వామి అవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్‌కంపెనీగా ఉన్న కోల్ ఇండియా ఈరెండు థర్మల్‌పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది. వాటి అనుబంధ సంస్థలనుంచి వీటిని నిర్మించేందుకు యోచించింది. చౌకధరలకే విద్యుత్ పంపిణీకోసం ఈచర్యలుచేపట్టినట్లు ఒడిశా, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు వెల్లడించాయి. అలాగే నెదర్లాండ్స్, డొమినికన్ రిపబ్లిక్, ఈక్వడార్‌తో ఆరోగ్య ఉత్పత్తుల వాణిజ్యంకోసం ఒడంబడిక చేసుకునేందుకు కూడా కేబినెట్ అంగీకారం తెలిపింది.

# వడ్డీ చెల్లింపులు

రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు,వారి కార్యాలయాలకు హాజరైన మంత్రులు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులతో సిఎం జగన్ మాట్లాడుతూ ప్రతి ఆరునెలలకు ఒక పర్యాయం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.గతంలో సుమారు 5లక్షల మందికిపైగా అక్కచెల్లెమ్మలకు రూ.50కోట్లపై బడి ఇచ్చా మన్నారు. రూ.35వేలు లబ్ధిదారులొక్కొంటికి రుణాలను పావలా వడ్డీకి ఇస్తున్నామన్నారు.దేశ చరిత్రలో ఎప్పుడు కూడా జరగని విధంగా31,19,000 ఇళ్ల స్థలాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చామన్నారు.అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఒక్కో ఇంటికి 2.7లక్షలు ఖర్చు అవుతుంది.మౌలిక సదుపాయాలకు మరో రూ.1లక్ష ఖర్చు అవుతుంది.సిమెంటు ,స్టీల్,మెటల్ ఫ్రేములు తదితర ఇంటి సామాగ్రి మీద కనీసంగా రూ.40వేలు మంచి జరిగే విధంగా చూస్తున్నాం,ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టి ప్రాంతాన్ని బట్టి రూ.2,5లక్షల నుంచి రూ.15లక్షల వరకు ఉంది. అన్ని కలుపుకుంటే దాదాపు ప్రతి అక్కచెల్లెమ్మకు రూ.5-20లక్షల వరకు ఒక ఆస్తిని అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం,ఈ అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.కేవలం పావలా వడ్డీకే రూ.35వేలు చొప్పున రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. .రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకాడవేయదని స్పష్టం చేసారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు.ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలను అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ల అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామన్నారు.అమరావతిలో ఆర్-5 జోన్‌లో 51వేల మందికి ఇళ్ళ పట్టాల స్థలాలను అందించామన్నారు. ఇందుకు కొందరు స్వార్థరాజకీయాలతో ఆలోచించి న్యాయసంబంధమైన ఇబ్బందులు కలిగించినా,వాటిని అధిగమిస్తామన్నారు.పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.25 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.టిడ్కో ఇళ్లను నిర్మించి లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు.తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు.దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. విశాఖ పట్టణంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులకు దేశ,విదేశీ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు,ఆ మేరకు ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రంలో 10 హార్బర్లు ,నాలుగు పోర్టులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు..రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ,పెన్షన్‌కానుక, కంటివెలుగు, నాడు,నేడు,వైఎస్సార్ చేయూత,ఆసరా,మత్స్యకార భరోసా,వైఎస్సార్ బీమా.జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు.గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు.జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు,తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి, నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు..జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్లును ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు. భావనపురం, మచిలీ పట్టణం,రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి,దర్యాప్తు చేసి,శిక్షను విధించడం జరుగుతుందన్నారు.



గురువారం న్యూఢిల్లీలో గిరిజన యువతకు సూచనలు చేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# అంగన్‌వాడీల దీక్షలు

వైఖరిని నిరసిసూనత పొర్లుదండాలు, సాష్టాంగ నమస్కారాలుచేశారు. కనికరించండి మహా ప్రభో అంటూ నినదించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఐసీడీఎస్ కేంద్రాల వద్ద అంగన్వాడీలు దీక్షలు కొనసాగిస్తున్నారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట చిన్నారులతో కలసి దీక్షలు చేశారు. వారికి సీఐటీయూ, సిపీఎం నేతలు మద్దతు తెలిపారు. విజయనగరం కలెక్టరేట్‌వద్ద నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు బి పైడిరాజు మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ నెరవేర్చిన డిమాండ్లు ఏంటో తమకు ఇంతవరకు తెలియదన్నారు. మంత్రి ఏ డిమాండ్లు నెరవేర్చారో లిఖిత పూర్వకంగా వివరించాలని ఆమె కోరారు. అంగన్వాడీల నిరవధిక దీక్షలకు మద్దతుగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి.

# పోస్టల్ స్టాంపు

ఆకృతి, మందిరం ఆవరణలోని కళాఖండాలు, సూర్యభగవానుడు, సరయూ నది ప్రతిబింబించేలా వీటిని డిజైన్ చేశారు. 'మంగళ్ భవన్ అమంగళ్ హారి' అనే కవిత్వాన్ని కూడా ముద్రించారు. దీంతో పాటు శ్రీరాముడిపై ప్రపంచవ్యాప్తంగా విడుదలైన స్టాంపులతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. 48 పేజీల ఈ బుక్‌లో 20కిపైగా దేశాలు విడుదల చేసిన స్టాంప్‌లను పొందుపర్చారు. అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కాంబోడియా దేశాలు సహా ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శ్రీరాముడిపై స్మారక స్టాంప్‌లను విడుదల చేశాయి. రామమందిరం ప్రారంభం నేపథ్యంలో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు.

# నేడే ఆవిష్కరణ

పెడస్టల్ భాగం 81 అడుగులు ఈ రెండు కలిపి 206 అడుగుల ఎత్తున ఉన్నాయి,అంబేద్కర్ కాంశ్య విగ్రహం కోసం 120మెట్రిర్ టన్నుల కాంశ్య,400ల మెట్రిక్ స్టేన్‌లేస్ స్టీలు వినియోగించారు.విగ్రహా స్మతివనం ప్రహరీ కోసం 2,200 మెట్రిక్ టన్నులల రాజస్దాన్ పింక్ ఇసుక రాయిని ఉపయోగించారు.పీఠం కింది భాగంలో అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించే ఫోటో గ్యాలరీ,శిల్పాలు, పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఉంది.అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ కన్వెషన్,యాంపీ థియేటర్,ధ్యాన కేంద్రాలు ఉన్నాయి. స్మృతిభవనంలోని భవనం గోడలపై స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయనేతల ఫోటోలతో కూడిన కళాఖండాలను తీర్చిదిద్దారు.

# మునిగిన పడవ

**వదోదర, జనవరి 18:** గుజరాత్‌లో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. టీచర్లు, విద్యార్థులు ప్రయాణిస్తున్న ఒక పడవ ప్రమాదవశాత్తూ మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది విద్యార్థులు మృతిచెందారు. వదోదరకు చెందిన ఒక ప్రైవేటు స్కూలు టీచర్ల బృందం విద్యార్థులతోకలిసి హారణి సరస్సువద్దకు వచ్చారు. బోటు ఎక్కి సరస్సుల్లో విహరిస్తుండగా అది అకస్మాత్తుగా మునిగిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. పలువురు గల్లంతయ్యారు. మృతులసంఖ్య మరింతగాపెరిగే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ల సాయంతో సహాయక చర్యలను ముమ్మరంచేసారు. బోటులో 27 మందిప్రయాణీకులు ఉన్నట్లు తెలుస్తోంది.

# రేపటి నుండి కళాకారులకు గుర్తింపుకార్డులు

**విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన కళాకారులకు ఈనెల 20వతేదీ నుండి గుర్తింపుకార్డులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజిత్ భార్గవ గురువారం ఒక్రపకటనలో తెలిపారు. 20వతేదీ ఉదయం 10గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రపర్యాటక శాఖామంత్రి ఆర్‌కె.రోజా ఈకార్యక్రమాన్ని ప్రారంబిస్తారని చెప్పారు. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈకార్యక్రమానికి సంబంధిత కళాకారులు హాజరై గుర్తింపు కార్డులు తీసుకోవాలని ఆయన సూచించారు.

# శ్రేష్ఠమైన వ్యూహాలు అమలు

సర్పంచ్ అనే వ్యక్తి అభివృద్ధి అనే భవంతిలో కీ లాంటివాడని, భవంతి పెద్దదైన దాని ద్వారం చిన్నదని, దాచుకున్న తాళం మరింత చిన్నదని, దానిని తెరిచే కీ మాత్రం సర్పంచ్ లాంటివాడన్నారు. రానున్న 2047 నాటికి వంద ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశం వికసిత్‌భారత్ లక్ష్యంతో... భారత ప్రధాని సంకల్పంతో అభివృద్ధి పథంలో నిలవనున్నదన్నారు.గ్రామాల్లో సర్పంచ్‌లు, స్వయం సహాయ మహిళా సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సర్పంచ్‌లు ఆత్మవిశ్వాసంతో అభివృద్ధికి నాంది పలకాలన్నారు. ఆరోగ్యం, ఆయుష్, స్త్రీలు, శిశు అభివృద్ధి, త్రాగునీరు, పారిశుధ్యం, యువజన వ్యవహారాలు, పాఠశాల విద్య తదితర శాఖల కార్యదర్శుల క్రియాశీల సహకారంతో గ్రామ ఆరోగ్య ప్రణాళిక తయారీపై గ్రామ పంచాయతీలు దృష్టి సారించాలని, అందుకే వివిధ రాష్ట్రాల వాళ్ల పాల్గొనే ఈ కార్యచరణలో ఒక సమాధానం లభిస్తుందన్నారు. దాహం వేసినప్పుడు నీళ్లకోసం మన తాతలు నదులు, కాల్వలు చూస్తే, మన తల్లి దండ్రులు బావులు, బోర్లు చూసారని, మన పిల్లలు నీటి బాటిల్ కోసం చూస్తున్నారని తెలిపారు. ఆ తర్వాత కన్నీటి కోసం ఎదురుచూడాల్సి దుస్థితి ఉంటుందన్నారు. గతంలో కట్టేల కోసం, నీటి కోసం అడవులకు వెళ్లాల్సి వచ్చేదని గ్రహించి, గ్రామీణ వాసులకు శుద్ధజలం అందించాలని దృఢ సంకల్పంతో రూ.2వేల కోట్లతో జలజీవన్ మిషన్ ఏర్పాటుతో గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. హర్యానా రాష్ట్ర పర్యటనలో ఒక ముస్లిం ఆయుష్ మాన్ భారత్ వల్ల నాకాళ్లు బాగుచేసుకున్నాని, నేడు మీ దగ్గరికి నడిచి వస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్‌లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీలఏర్పాటుతో అభివృద్ధి,సంక్షేమ దిశగా ఆరోగ్య సురక్ష, పౌష్టిక ఆహారం అందిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తున్నద న్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు, సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, రోడ్లు, మురికికాల్వలు నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ మహాత్మ గాంధి ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొండ్ నిధులు అనుసంధానం చేసి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.

# భూరక్షణ చట్టం రద్దు

చేస్తుందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికాసం పేరుతో పేదరిక నిర్మూలన చేస్తామని స్పష్టం చేశారు. టిడిపి జనసేన కూటమికి సర్వేలన్ని అనూకలం కావటంతో జగన్‌కి భయం పట్టుకుందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని, ప్రజలని ఇబ్బందుల పాలుచేసిందని దీనికి బాధ్యులైనవారిపై చక్రవడ్డి చెల్లిస్తామన్నారు. తిరుపతిలో ఒక ఐఏయస్ అధికారి ఎగిరెగిరి పడ్డారని 20 వేల దొంగ ఓట్లు చేర్పించటంతో ఎలక్షన్ కమీషన్ ఆయనను సస్పెండ్ చేసిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలండర్లు అందిస్తామని బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్దికంగా సామాజికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ,ఎస్టీలకు సంబంధించి 100 పథకాలను రద్దుచేసింది అని ఆరోపించారు. పెట్రోలు, డీజిలు, నిత్యవసర వస్తువులు దరలు పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని రైతులు ఆర్దికంగా దెబ్బతిన్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి అప్పుల మంత్రిగా మారాడని చెత్తపైన పన్ను వేసిన తుగ్లక్ సిఎం జగన్ అని విమర్శించారు.

**కొడాలి నానికి తీవ్ర హెచ్చరికలు**

గుడివాడ ఎమ్మెల్యే కొడాలినానికి చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. నోరు వుందిగదా అని మాట్లాడితే కొడాలి భవిష్యత్తు అగమ్యగోచరంగా వుంటుందని అన్నారు. 83 రోజులు కౌండన్ మొదలైందని పులివెందులో కూడా తెలుగుదేశం జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకటరావు, రాగి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు, వైబి రాజేంద్రప్రసాద్, కేశినేని చిన్నీ తదితరులు పాల్గొన్నారు.

**జూనియర్ ఎన్టిఆర్ ఫ్లెక్సీలను తొలగించటం దుర్మార్గం**

తెలుగుదేశం పార్టీకి నిజమైన వారసుడైన జూనియర్ ఎన్టిఆర్ ఫ్లెక్సీలను తొలగించటం దుర్మార్గం అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. గుడివాడలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టిఆర్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్సీలు పోటాపోటీగా చేయడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితు ఏర్పడ్డాయి. పోలీసులు ఇరువర్గాలను అదుపుచేయడంతో శాంతియుత వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని విలేకర్లతో మాట్లాడుతూ జూనియర్ ఎన్టిఆర్ ఫ్లెక్సీలను తొలగించడం తప్ప వంద మంది చంద్రబాబులు, బాలకృష్ణలు, లోకేష్‌లు వచ్చినా కూడా అతనిని ఏమీ చేయ్యలేరని హెచ్చరించారు. ఎప్పటికైన తెలుగుదేశం పార్టీకి జూనియర్ ఎన్టిఆర్ మాత్రమే దిక్కని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 19-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి రా. 7.52, భరణి రా. 2.50
వ.మ. 12.30-2.06, దు.ఉ. 9.04-9.49
2) మ. 12.48-1.33
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ. 10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువుల కొనుగోలు.

**వృషభం :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలనుచ చేపట్టిన సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం :** భూ వివాదాలు పరిష్కారమైన నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :** సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. వ్యాపారపరంగా బాగుంటుంది.

**కన్య :** నూతన మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగ సూచన

**తుల :** సోదరుల నుండి ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**వృశ్చికం :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు బాగుంటాయి

**ధనుస్సు :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి.

**కుంభం :** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారు విశేషంగా రాణిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి

**మీనం :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. శుభవార్త వింటారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:18/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 622937
2nd Prize Rs.7000/- 42990
3rd Prize Rs.3500/-
00702 01997 07199 35313 45910
70677 73589 78443 79448 83335
4th Prize Rs.200/-
0450 0881 2182 6555 6782 6795 8454
8810 9079 9467
5th Prize Rs.100/-
0319 1100 1550 2359 2895 3320 3752
4401 5654 6012
6th Prize Rs.50/-
0052 1257 4024 5405 6300 7192 8652
0074 1605 4063 5526 6303 7295 8717
0207 1709 4163 5623 6384 7330 9062
0253 1795 4294 5644 6463 7359 9077
0289 1821 4321 5685 6501 7371 9137
0311 1963 4340 5728 6604 7622 9521
0477 2280 4617 5730 6630 7667 9532
0546 2474 4715 5766 6656 7907 9687
0626 2882 4766 5885 6989 7964 9750
0675 3039 4789 6043 7009 8023 9887
0814 3146 4844 6124 7040 8259
0871 3199 4982 6152 7134 8432
1049 3267 5186 6204 7142 8496
1166 3351 5197 6227 7157 8517
1245 3748 5375 6273 7166 8616

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 197202
2nd Prize Rs.7000/- 05877
3rd Prize Rs.3500/-
07677 12577 17660 24880 31645
31689 51354 56780 64749 70860
4th Prize Rs.200/-
1103 1159 1402 2837 3338 4112 4834
7055 8457 8884
5th Prize Rs.100/-
0455 1169 2241 2388 5272 5414 5469
6225 9731 9979
6th Prize Rs.50/-
0288 1305 2887 4176 5785 7167 9068
0489 1473 2889 4317 5841 7187 9085
0569 1600 3091 4323 6179 7374 9155
0582 1612 3261 4387 6349 7439 9161
0656 1622 3385 4459 6369 7795 9473
0705 1668 3412 4605 6412 7821 9489
0790 1682 3419 4673 6747 7955 9819
0793 1686 3421 4737 6923 8056 9822
0835 1967 3428 4835 6949 8310 9836
0956 2064 3473 4861 7003 8590 9863
1013 2083 3558 4878 7010 8744
1024 2225 3621 4904 7023 8869
1066 2399 3662 4943 7044 8905
1156 2801 3734 5263 7081 9044
1173 2816 3996 5608 7158 9051

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:18/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 996758
2nd Prize Rs.7000/- 30140
3rd Prize Rs.3500/-
03163 25488 30145 43379 46982
48603 50328 55020 73507 89321
4th Prize Rs.200/-
1081 1118 3844 4381 4550 5007 7001
8870 9076 9264
5th Prize Rs.100/-
0362 2212 2777 2843 3836 5851 8676
8690 9380 9901
6th Prize Rs.50/-
0148 1637 3271 4410 5373 7090 8751
0268 1652 3342 4439 5376 7499 8775
0667 1684 3427 4445 5582 7526 9016
0817 1731 3448 4498 5768 7620 9133
0891 2329 3453 4714 5789 7662 9445
0903 2394 3525 4788 5906 7828 9533
0934 2418 3568 4818 5912 7959 9766
0981 2504 3680 4828 5955 8167 9936
1167 2614 3769 4953 6116 8198 9943
1190 2651 3982 5002 6163 8281 9961
1260 2774 4015 5083 6357 8321
1345 2881 4062 5125 6371 8368
1394 3121 4073 5226 6457 8464
1458 3152 4088 5281 6623 8554
1633 3270 4147 5321 6756 8564

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 254579
2nd Prize Rs.7000/- 48098
3rd Prize Rs.3500/-
13261 14530 22723 29625 37381
53331 54697 63496 70815 74194
4th Prize Rs.200/-
0041 0804 1151 4866 6128 6797 6956
8585 9383 9975
5th Prize Rs.100/-
0230 0743 2087 2893 4772 4857 6395
6666 9610 9765
6th Prize Rs.50/-
0191 1984 3186 4720 6274 7398 9173
0413 2047 3376 4940 6309 7430 9311
0434 2123 3690 4944 6380 7702 9363
0639 2241 3745 4945 6706 7726 9443
0665 2270 3930 5051 6848 7932 9570
0832 2341 4070 5213 6873 7937 9581
1102 2352 4071 5371 6927 8161 9814
1307 2386 4111 5547 6932 8369 9870
1375 2553 4382 5593 6958 8473 9918
1564 2748 4399 5623 6968 8555 9951
1660 2753 4497 5760 7086 8592
1693 2770 4517 5912 7119 8956
1779 2905 4566 6048 7359 9078
1864 2977 4617 6122 7362 9102
1909 3089 4653 6237 7367 9148

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:18/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 464103
2nd Prize Rs.7000/- 81261
3rd Prize Rs.3500/-
22861 23624 23886 26720 44250
48256 48882 54769 65742 90295
4th Prize Rs.200/-
0018 2281 4995 7732 7914 8683 9135
9207 9469 9810
5th Prize Rs.100/-
0100 0444 0445 0887 2549 3170 3294
4409 4498 5865
6th Prize Rs.50/-
0101 1343 3041 4035 5911 7802 9310
0213 1373 3096 4350 6072 7817 9387
0219 1392 3107 4538 6140 7853 9539
0290 1597 3194 4557 6182 7893 9541
0320 2124 3219 4756 6397 8230 9603
0324 2133 3470 4916 6579 8321 9625
0377 2149 3562 5032 6707 8545 9687
0681 2261 3590 5177 6858 8593 9758
0856 2405 3753 5206 6941 8956 9803
0862 2440 3802 5256 7099 8960 9986
1042 2550 3837 5287 7168 9012
1073 2731 3849 5322 7333 9056
1077 2774 3870 5518 7632 9095
1099 2838 3975 5642 7742 9103
1130 2948 3990 5889 7798 9281

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 371734
2nd Prize Rs.7000/- 98298
3rd Prize Rs.3500/-
07874 24786 49638 51678 52766
57502 82846 92962 93624 98429
4th Prize Rs.200/-
1098 2045 2607 3901 4324 5997 6271
6283 7956 9986
5th Prize Rs.100/-
2408 2444 4709 4881 5027 5357 5632
6809 8384 9249
6th Prize Rs.50/-
0157 2356 3376 5138 6855 8100 9092
0215 2360 3401 5207 6878 8345 9167
0420 2370 3646 5325 6994 8405 9239
0577 2412 3650 5467 7038 8406 9314
0941 2452 3733 5508 7075 8416 9422
0955 2661 3992 5537 7080 8464 9589
1002 2670 3999 5650 7085 8468 9680
1056 2734 4022 5836 7248 8547 9731
1179 2780 4217 5905 7533 8591 9868
1310 2908 4461 5965 7627 8733 9934
1518 3089 4520 6095 7677 8775
1764 3114 4858 6115 7749 8821
1983 3188 4949 6132 7797 8842
2135 3213 4997 6713 7873 8959
2292 3325 5005 6793 8065 9026

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:18/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 737716
2nd Prize Rs.7000/- 05096
3rd Prize Rs.3500/-
29398 32980 40684 49243 55295
80977 85238 85549 90911 91630
4th Prize Rs.200/-
0430 0620 0676 0770 0900 3269 3910
7383 8677 9522
5th Prize Rs.100/-
0847 1188 1938 2711 2968 3239 4367
5106 6423 7595
6th Prize Rs.50/-
0218 1942 3164 4075 5202 6388 8498
0233 2008 3280 4146 5354 6506 8669
0348 2043 3292 4219 5387 6577 8736
0361 2047 3309 4409 5422 6971 8748
0411 2296 3338 4449 5487 7145 8794
0626 2310 3470 4556 5511 7300 8941
1038 2335 3687 4571 5552 7466 9438
1273 2351 3701 4625 5591 7621 9567
1289 2380 3732 4700 5613 7662 9630
1389 2395 3756 4710 5771 7724 9698
1485 2535 3808 4825 5962 7920
1541 2662 3841 4888 6014 8013
1731 2739 3967 5019 6135 8063
1780 2816 4048 5050 6143 8110
1892 3012 4064 5092 6157 8447

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 514220
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
05003 11842 26277 27537 37597
39019 47242 50265 56273 76595
4th Prize Rs.200/-
0247 0322 0416 0674 2713 3329 4425
6283 8491 9833
5th Prize Rs.100/-
1695 2019 2494 4897 5091 6828 6938
7838 8904 9974
6th Prize Rs.50/-
0002 2082 3496 4907 6095 7726 8967
0249 2107 3626 4933 6099 7742 9113
0346 2114 3676 5078 6290 7746 9134
0553 2395 3784 5132 6446 7768 9538
0596 2447 3833 5139 6551 7826 9616
0719 2500 3845 5191 6566 7977 9627
0770 2575 3930 5246 6887 8115 9639
1033 2584 4079 5522 6933 8270 9677
1069 2675 4273 5782 6988 8429 9765
1214 2749 4452 5808 6989 8438 9790
1408 2922 4569 5816 7089 8564
1621 2947 4662 5856 7374 8674
1700 3060 4740 5979 7458 8677
1754 3101 4786 6028 7493 8822
1760 3365 4820 6071 7684 8963

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:18/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 826981
2nd Prize Rs.7000/- 54669
3rd Prize Rs.3500/-
12675 48011 51756 62804 66681
78782 81481 82153 85885 94293
4th Prize Rs.200/-
0236 1198 4459 4569 7350 7367 8186
8242 8331 9664
5th Prize Rs.100/-
1290 1856 4199 4527 5378 5637 5851
6610 9257 9536
6th Prize Rs.50/-
0061 1597 3003 4724 6046 7496 8785
0135 1613 3041 4752 6070 7638 8917
0457 1627 3183 4975 6131 7686 9049
0584 1700 3340 5025 6228 7738 9129
0596 1813 3395 5198 6308 7778 9141
0704 1840 3462 5201 6314 7782 9192
0747 1989 3463 5242 6368 8178 9334
0902 2210 3926 5277 6511 8269 9335
0934 2273 4053 5284 6710 8306 9562
1087 2415 4092 5457 6823 8307 9738
1100 2531 4322 5490 6846 8372
1184 2539 4418 5685 6935 8565
1359 2602 4521 5786 7166 8611
1390 2638 4538 5842 7230 8720
1400 2674 4638 6015 7401 8767

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 846810
2nd Prize Rs.7000/- 73403
3rd Prize Rs.3500/-
00188 09974 12362 13775 22188
46368 49603 72957 75245 86453
4th Prize Rs.200/-
0206 1416 1624 6234 6709 7944 7957
8759 8896 9565
5th Prize Rs.100/-
0032 2979 3556 5277 7002 7563 8487
8513 8514 8926
6th Prize Rs.50/-
0092 1029 3244 5053 6878 8607 9664
0100 1158 3298 5156 6963 8633 9689
0109 1333 3396 5184 7282 8726 9813
0139 1494 3543 5367 7344 8731 9829
0243 1601 3568 5836 7485 8823 9856
0259 1602 3925 5966 7582 8839 9910
0290 1666 4135 6146 7802 9066 9914
0296 1764 4336 6155 7833 9137 9927
0398 1821 4396 6203 7981 9176 9972
0430 2033 4513 6505 8021 9201 9986
0478 2043 4567 6580 8159 9208
0547 2747 4677 6613 8215 9336
0604 2808 4802 6692 8315 9453
0687 2851 4973 6802 8334 9527
0738 3172 4986 6854 8407 9589

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:18/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 237350
2nd Prize Rs.7000/- 61762
3rd Prize Rs.3500/-
15776 26560 37170 37548 48157
48791 59992 72733 83708 94518
4th Prize Rs.200/-
0709 1279 2749 3715 4578 4909 5143
7636 9071 9437
5th Prize Rs.100/-
0535 0678 1465 2601 3136 5107 7541
7718 8068 9483
6th Prize Rs.50/-
0127 1485 3306 4878 5993 7323 8496
0179 1521 3399 4886 6053 7520 8739
0287 1716 3750 4932 6183 7568 8916
0355 1802 3767 4989 6265 7631 9013
0436 1967 3789 5051 6360 7673 9046
0717 2180 3834 5114 6428 7767 9117
0816 2286 3878 5206 6443 7811 9300
0819 2371 3929 5271 6539 7863 9440
0898 2408 3999 5300 6566 8008 9530
0932 2472 4055 5309 6706 8111 9545
0963 2518 4139 5350 6850 8177
1007 2783 4143 5661 6883 8325
1181 2799 4323 5677 6932 8347
1205 3052 4359 5760 6999 8387
1400 3155 4493 5783 7090 8485

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 214905
2nd Prize Rs.7000/- 71996
3rd Prize Rs.3500/-
14501 25628 36167 36942 47605
58329 69679 82306 82589 93443
4th Prize Rs.200/-
1896 3101 3807 5085 5649 8144 8244
8682 9715 9831
5th Prize Rs.100/-
0537 2295 4324 4524 4897 4971 7102
7976 8182 9180
6th Prize Rs.50/-
0178 1454 2727 4325 5862 7185 9226
0179 1555 2934 4347 5912 7186 9273
0271 1575 3004 4393 6019 7254 9341
0309 1603 3058 4520 6087 7628 9377
0324 1638 3184 4531 6137 7696 9547
0399 1729 3317 4538 6166 7699 9562
0400 1744 3697 4652 6200 7965 9576
0452 1749 3788 4853 6205 8486 9765
0499 1795 3834 4857 6232 8572 9832
0535 2330 3839 4914 6518 8673 9957
0714 2422 3857 5067 6704 8829
0830 2508 4047 5083 6728 8840
0984 2551 4265 5650 6756 9023
1213 2572 4266 5672 6998 9088
1259 2608 4314 5677 7042 9148

# 'సలార్' సక్సెస్ సెలబ్రేషన్స్..

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ లేటెస్ట్ భారీ పాన్ఇండియా మూవీ సలార్ పార్ట్1 సీస్‌ఫైర్..ఇటీవల ప్రేక్షకులముందుకు వచ్చింది.. మంచి సక్సెస్ అందుకుంది.. ప్రశాంత్‌నీల్ గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కిం చారు.. ఈచిత్రంలో శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటించింది.. కీలకపాత్ర ల్లో పృధ్వీరాజ్, సుకుమా రన్, జగపతిబాబు, శ్రియా రెడ్డి, బాబీసింహా నటించా రు.. ఈమూవీ సక్సెస్‌ను తాజాగా బెంగళూరులో టీం గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది.. ఈసందర్భంగా హీరో ప్రభాస్,దర్శకుడు ప్రశాంత్‌నీల్, నిర్మాత విజయ్ కిరగంధూర్ కలిసి ఉన్న ఫొటో వైరల్ అవుతోంది.. హోంబలే సంస్థ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈమూవీ సెకండ్ పార్ట్ సలార్ శౌర్యంగ పర్వం. వచ్చేఏడాది సెట్స్ మీదకు వెళ్లనుందని తెలుస్తోంది.



# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ హీరోయిన్‌గా యంగ్ హీరోయిన్ శ్రీలీల ముఖ్యపాత్రలో నటించిన చిత్రం భగవంత్ కేసరి.. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. గత ఏడాది దసరా కానుకగా విడుదలైన ఈచిత్రం బాలయ్య కెరీర్‌లో మరో మాస్ హిట్‌గా నిలిచింది.. ఆయన కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. ఈచిత్రం బిగ్‌స్క్రీన్ తర్వాత ఓటిటిలో కూడ వచ్చింది.. అదిరే స్పందన అందుకుంది... ఇపుడు స్మాల్ స్క్రీన్‌పై వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా రాబోతోంది.. ఈసినిమా శాటిలైట్ హక్కు లను జీతెలుగు సొంతం చేసుకుంది... ఈచిత్రం జనవరి 28న సాయంత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా సా.5.30 గంటలకు ప్రసారంకానుంది..

# 'నా సామిరంగ' వసూళ్లు

అక్కినేని నాగార్జున హీరోగా యంగ్ హీరోయిన్ ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నా సామిరంగ.. దర్శకుడు విజయ్ బిన్నీ తెరకెక్కిం చారు.. ఈచిత్రం రిలీజ్ రోజు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది.. అక్కడి నుంచి మంచి



సాలిడ్ వసూళ్లు అందుకోవటం స్టార్ట్‌చేసింది.. నాలుగోరోజు వసూళ్లు రాబట్టుకుంది. మొత్తం 4వ రోరజు షేర్ రూ.3.17 కోట్లు అందుకుంది.. అలాగే మొత్తం 4 రోజుల షేర్ రూ.15.63 కోట్లుగా ఉంది... ఈచిత్రం ఒక్క తెలుగు రాష్ట్రాలనుంచి రాబట్టుకుంది.. ఇక వరల్డ్‌వైడ్‌గా రూ.30.3 కోట్ల గ్రాస్‌ను నా సామిరంగ అందుకుని అదిరే రన్‌తో వరల్డ్‌వైడ్‌గా దూసుకెళ్తోంది.

# 'గేమ్ ఛేంజర్' లేటెస్ట్ బజ్



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్.. శంకర్ దర్శకత్వంలో ఈచిత్రం తెర కెక్కుతోంది.. ఈమూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు.. శ్రీకాంత్, అంజలి, ఎస్‌జె సూర్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. గేమ్ ఛేంజర్ మూవీని అక్టోబర్ 2న గాంధీ జయంతి లేదా అక్టోబర్ 12న దసరా సందర్భంగా రిలీజ్ చేసేలా ప్లాన్‌చేస్తున్నారి తెలిసింది. మార్చికల్లా ఈ మూవీ షూటింగ్ పూర్తకానుందని తెలి సింది.. పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. అన్నివర్గాలను ఆకట్టు కునేలా దర్శకుడు శంకర్ అద్భుతంగా గ్రాండియర్ స్టాఇలో చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తోంది..

# కియారా అద్వానీ.హబ్బీ సిధ్ బర్త్‌డే వేడుక

అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.హబ్బీ సిధ్ బర్త్‌డే వేడుక ఘనంగా జరిగింది. సిద్ధార్థ్ మల్హోత్రా తాజాగా తన 39వ పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు.. కియారా అద్వానీ పెళ్లిచేసుకున్న తర్వాత తన మొదటి పుట్టినరోజును జరుపుకున్నారు. ఆయన తన పుట్టినరోజును ముంబైలోని తన ఇంటిలో ఘనంగా చేసుకున్నారు. కియారా ఇపుడు అర్ధరాత్రి తన కేక్ కటింగ్ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్‌చేసి సోషల్‌మీడియాలో సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు



తెలియజేసింది. ఇన్‌స్టాలో కియారా హ్యాపీ బర్త్‌డే లవ్.. అని రాసి ఉన్న వీడియో మాంటేజ్‌ను షేర్‌చేసింది. ఇది సిద్ధార్థ్ -కియారా తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా కౌగిలింతలు, ఘాడమైన ముద్దుకు సంబంధించినఫొటోలు షేర్‌చేయగా అవి అంతర్జాలంలో సునామీ సృష్టించాయి.. సిధ్ రంగురంగుల టీషర్ట్‌లో కన్పించగా, కియారా బ్లాక్ కలర్ దుస్తుల్లో కన్పించింది.. ఈ వేదికపై సిద్ధార్త్ తన బర్త్‌డే కేక్‌ను కత్తించారు.. ఒక ఫిల్మ్‌రీల్ కూడ కేక్ చుట్టూ చుట్టి, దానిపై సిద్ధార్త్ ఫొటోలో పోస్టర్లు ముద్రించి ఉన్నాయి. ఈ ఫొటోల్లో కరణ్ జోహార్, శకున్ బాత్రా, కాస్టింగ్ డైరెక్టర్ షానూ శర్మ, కాజల్ ఆనంద్ తదితర స్నేహితులు కూడ హాజరయ్యారు.. సిద్ధార్త్, కియా ముంబై ఇంటికి సంబంధించిన ఫొటోలు కూడ చూడవచ్చు... ఇల్లు తెలుపు, లేత గోధుమరంగు, గోధుమ రంగుల్లో అలంకరించి ఉంది.. షేర్షా చిత్రం సెట్స్‌లో ప్రేమలో పడిన తర్వాత సిద్ధార్థ్-కియారా గత ఏడాది ఫిబ్రవరిలో జైసల్మేర్‌లోని సూర్యగఢ్ ప్యాలెస్‌లో రాయల్ హిందూ స్టయిల్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. కెరీర్ పరంగాచూస్తే సిద్ధార్థ్ త్వరలో స్ట్రీమింగ్ కానున్న వెబ్‌సిరీస్ ఇండియన్ పోలీస్ ఫోర్స్‌తో తన డిజిటల్ రంగం ప్రవేశం చేయనున్నారు. రోహిత్‌శెట్టి తెరకెక్కించిన ఈ సిరీస్‌లో వివేక్ ఒబెరాయ్, శిల్పాశెట్టి కీలకపాత్రల్లో నటించారు.. ఓటిటి ఫ్లాట్‌షామ్ అమెజాన్ ప్రైమ్‌వీడియోలో ఇది ప్రసారం అవుతుంది.. కరణ్ జోహార్ ప్రొడక్షన్‌లో యోధాలోను సిధ్ నటిస్తున్నారు.



న్యూ ఫొటో షూట్
శ్రీలీల

# ఎన్టీఆర్ 'మనదేశం' 75 సంవత్సరాల వేడుకలు

నందమూరి తారకరామారావు 28వ వర్థంతి పురస్కరించుకుని 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల విజయోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యం లో మనదేశం.. చిత్ర నిర్మాత శ్రీమతి కృష్ణవేణి, ఆ చిత్ర దర్శకు డు ఎల్‌వి ప్రసాద్ కుమారుడు రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాథ్‌ను ఈసందర్భంగా సత్కరించారు.. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్ధన్ మాట్లా డుతూ, ఇవాళ్ల మనదేశం సినిమా 75 సంవత్సరాల వేడుకలు, ఎన్టీఆర్ వర్థంతికార్యక్రమం రోజున జరుపుకుంటున్నా మన్నారు.. ఎందరో నాయకులు వస్తారు, వెళ్తారు.కానీ ప్రజలకు సేవ చేసిన వారే చిరకాలం గుర్తుంటారని అన్నారు. అలాంటి గొప్ప నాయ కుడు ఎన్టీఆర్ అని అన్నారు. నిర్మాత ఆదిశేషగిరిరావు మాట్లాడు తూ, తెలుగు సినిమా రంగంపై ఎన్టీఆర్ వేసిన ముద్ర చెరగనిది అని అన్నారు. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్ గా, దర్శకుడిగా తెలుగు సినిమా అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ రాజకీయనాయకుడిగా ప్రజాసేవ చేశారన్నారు. కార్య క్రమంలో నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ, ఎన్టీఆర్ మనమధ్య లేకున్నా, ఆయన ఆశీస్సులు ఎపుడూ మనతోనే ఉంటాయన్నారు.



శ్రీమతి కృష్ణవేణి, ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ విశ్వనాథ్, నిర్మాతల మండలి తుమ్మల ప్రసన్నకుమార్, సీనియర్ జర్నలిస్టు, కమిటీ సభ్యుడు భగీరథ దొప్పలపూడి రామమోహనరావు, ఆట్లూరి నారాయణరావు, విక్రమ్ పూల, మండవ సతీష్, శ్రీమతి సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నా జీవితంలో అతిపెద్ద పొరపాటు అదే!

సమంత రూత్‌ప్రభు... సినిమాల్లోఎంత బిజీగా ఉన్నప్పటికీ యాడ్స్, షూట్‌లో పాల్గొనటంతో పాటు సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేయటం , స్టేజ్ షోల్లో కన్పించటం చేస్తూనే ఉంది.. ఇది ఈమె షేర్ చేసే ఫొటోలు, కొటేషన్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ అమ్మడి ఫొటోలు, వీడియోలు ఎంతగా పాపులారిటీని సొంతం చేసుకు న్నాయో అనేవిధంగా ఈమె వ్యాఖ్యలు కూడ అందరికీ ఆసక్తిని రేకెత్తిస్తున్నట్టు ఉంటాయి. తాజాగా ఆమె షేర్ చేసే ఫొటోలు, కొటేషన్స్ అందరి దృష్టిని ఎంతగా పాపులారిటీని సొంతం చేసు కున్నాయో అదేవిధంగా ఈమె వ్యాఖ్యలు కూడ అందరిలో ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటాయి.. తాజాగా ఫ్యాన్స్‌తో చిట్‌చాట్ చేసిన సమంత ఆ సమయలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.. మీ జీవితంలో చేసిన అతిపెద్ద పొరపాటు ఏంటనే ప్రశ్నకు సమాధానం సమంత స్పందించారు.. దీనికి ఆమె ఆసక్తికరమైన సమాధానం చెప్పింది.. 'నేను నా ఇష్టాలను అయిష్టాలను తెలుసుకోవటంలో ఫెయిల్ అయ్యాను.ఆ సమయంలో సరైన నిర్ణయం తీసుకోక పోవటం అతి పెద్దపొరపాటుగా నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. నాతో ఉన్న వారితో , నాజీవిత భాగస్వామి వల్ల ఎక్కువగా ప్రభావితం అయ్యి నా ఇష్టాలను, నా అయిష్టాలను గుర్తించలేకపోయాను అన్నట్టుగా సమంత పేర్కొన్నారు. ఒకానొక సమయంలో తాను చాలా పెద్ద తపుప చేశానని, ఆ తప్పు మళ్లీ చేయకూడదని భావిస్తున్నానని పేర్కొంది.. వ్యక్తిగత జీవితంలో ఇష్టాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా వెళ్లకపోవటం అనేది జీవితంలో అతిపెద్ద తప్పుడు నిర్ణయం అవుతుందని, అదే అతిపెద్ద పొరపాటు అవుతుంది అన్నట్టుగా సమంత చేసిన వ్యాఖ్యల అర్థం అన్నట్టుగా నెటిజన్స్ డీకోడ్ చేస్తున్నారు..

## 'కుర్చీ మడతపెట్టి' సాంగ్..
# 50 మిలియన్ వ్యూస్



సూపర్‌స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరుకారం.. ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్స్‌తో కొనసాగుతోంది.. ఈమూవీలో శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లు గా నటిం చారు.. త్రివిక్రమ్ దర్శక త్వంలో తెరకెక్కింది.. హారిక, ,హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్‌గా నిర్మించిది.. తాజాగా ఈసాంగ్ యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్ అందు కుని మరింతగా దూసుకెళ్తోంది... థమన్ నుంచి మాస్ బీట్ అందించిన ఈసాంగ్‌ను సాహితి చాగంటి, శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు.

# దేశంలో ఎవ్వరికీ దక్కని గౌరవం 'నందమూరి' సొంతం

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ 28వ వర్థంతిని ఫిలింనగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన రూపా, ఎమ్మెల్యే మాగంటి గోపీనాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి.ప్రసన్న



కుమార్, ఎఫ్ఎన్‌సిసి సెక్రటరీ మోహన్ ముళ్లపూడి, మాజీ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ తది తరులు పాల్గొన్నారు. నందమూరి మోహనకృష్ణ మాట్లా డుతూ, మరణం లేని తెలుగుజాతి గౌరవం మా నాన్నగారు నందమూరి తారక రామారావుగారు భౌతికంగా మా నుంచి దూరమై 28 ఏళ్లు గడిచినా మనసా , ఆలోచనల్లోనూ, వాచా మా మాటల్లోనూ , కర్మణా మా చేతల్లోనూమాతోనే ఉండి మమ్మల్నిముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ అనేమూడు అక్షరాలుసంచలనం అన్నారు.


# రికార్డు స్థాయిలో..ఓటిటి హక్కులు!

గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం దేవర... కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోంది.. రెండు భాగాలుగా ఈచిత్రాన్ని ప్లాన్‌చేస్తున్నారు.. ఈచిత్రం ఓటిటి హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే..



రీసెంట్‌గానే మేకర్స్ అధికారికంగా అనౌన్స్‌చేసిన సంగతి తెలిసిందే. ఇపుడు ఓ షాకింగ్ ఫిగర్ ఈ సినిమా విషయంలో వైరల్ అవుతోంది.. ఈసినిమా ఓటిటి హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.1.55 కోట్టు చెల్లించి సొంతంచేసుకున్నట్టు ఓ టాక్ వైరల్‌గా మారింది.. ఈ మాసివ్ ప్రాజెక్టు పాన్ఇండియా భాషల్లో ఓటిటి డీల్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈసినిమాను నిర్మిస్తు న్నాయి.

# రణ్వీర్‌సింగ్‌చే 'ది గోట్ లైఫ్' సెకండ్ పోస్టర్



మలయాళ స్టార్‌హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా ది గోట్ లైఫ్... (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్‌యాక్టర్స్ తాలిబ్ ల్ బలూషి, రిక్ అబే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మాలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజి యస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మిం చింది.. ఏప్రిల్ 10న ది గోల్ లైఫ్ సినిమా పాన్ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. సెకండ్ పోస్టర్‌ను బాలీవుడ్ హీరో రణ్వీర్ సింగ్ సోషల్‌మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఇది తప్పకుండా చూడాల్సి న సినిమా.. అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సందర్భంగా క్యాప్షన్ పెట్టారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ చాలా ఎమోషనల్‌గా ఉంది.. 90వ దశకంలోజీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ది గోట్ లైఫ్ (ఆడుజీవితం)లో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం..

# రాష్ట్రంలో బిసిల రాజ్యం జగనన్నకే సాధ్యం!

## సామాజిక న్యాయ రూపశిల్పం నేడు ప్రారంభిస్తాం

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీల రాజ్యం జగనన్నకే సాధ్యపడుతుందని , సమాజంలో ఉన్నటువంటి ప్రజలు, పౌరుల అవసరాలన్ని తీర్చిదిద్దగలిగే శక్తివంతులు బీసీలని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినియా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరంలో మత్స్యకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత మంత్రి మత్స్యకారులు, స్థానిక నాయకులతో కలిసి ధవళేశ్వరం బస్టాండ్ నుంచి జక్కంపూడి కళ్యాణమండపం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జిల్లా ఇంచార్జి మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ నేటి ప్రజా జీవనంలో అన్ని అవసరాల్లోనూ బలహీన వర్గాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బీసీలు సమాజంలో వెనుకబడిన వారు కాదన్నారు. వారొక వెన్నుముక లాంటి వారని గుర్తించిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అని అభివర్ణించారు. పేదవాడు, సంపన్నుడు అనే బేధం లేకుండా దేశ సంపద అందరికి సమానంగా చేర్చిన నాడే జీవితానికి భద్రత, భరోసా ఉంటుందన్నారు. ఆ లక్ష్యంతోనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందించారన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం 6గంటలకు విజయవాడ నడి ఒడ్డున సీఎం జగన్ చేతులమీదుగా ఆవిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు జగనన్న ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందారన్నారు. సంక్షోభాలను కూడా అధిగమిస్తూ భరోసాతో కూడిన జీవనం సాగిస్తున్నారన్నారు. పంచ భూతాత్మకమైన భూమిలో నీటిమీద ఆధారపడిన నీటినే నమ్ముకుని జీవిస్తున్న గంగపుత్రులు మత్స్యకారులన్నారు. ధవళేశ్వరంలో మత్స్యకార సోదరులకు ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేరవేసిందన్నారు. వారు ఆర్థికంగా బలపడేందుకు మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయానికి రూపశిల్పమైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ తర్వాత రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మంత్రి వివరించారు.

భారత సంతతి ఆచరించ తగిన గ్రంథం రాజ్యాంగం అని అటువంటి రాజ్యాంగ విలువలకు కట్టుబడి పాలన సాగిస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకారులు , తదితరులు పాల్గొన్నారు.

# కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలి

## - శ్రీను ఆమరణ దీక్షకు మద్దతుగా మాజీ ఎంపి హార్షకుమార్ దీక్ష



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలని అతనిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలంటూ మాజీ ఎంపి హార్షకుమార్ రాజమండ్రిలోని ఆయన స్వగృహం వద్ద కోడి కత్తి శ్రీను తల్లి, సోదరుడు చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతుగా ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హార్షకుమార్ మాట్లాడుతూ కోడి కత్తి శ్రీను జైలులోనూ, వారి కుటుంబ సభ్యులు విజయవాడలోనూ గురువారం నుండి ఆమరణ దీక్ష చేపడుతున్నామని, గత ఐదు సంవత్సరాలుగా శ్రీను జైలులోనే ఉంచి చిత్ర హింసలకు గురి చేస్తున్నారన్నారు. బెయిల్ కూడా ఇవ్వడం లేదన్నారు. శ్రీను జైల్లోనూ తాము బయట ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారని వారికి మద్దతుగా తాను ఆమరణ దీక్ష చేపడుతున్నానని ప్రకటించారు. ముందుగా స్థలం ప్రకటిస్తే పోలీసుల నిర్బంధం చేస్తారని తాను ప్రకటించలేదని హార్షకుమార్ తెలిపారు. తక్షణం సీఎం జగన్ కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెప్పాలని లేని పక్షంలో ఆయనకు ఎన్బిడబ్ల్యూ ఇచ్చి అరెస్టు చేసి కోర్టుకు తీసుకువెళ్లాలంటూ హర్ష కుమార్ డిమాండ్ చేశారు. కోడి కత్తి చిన్న గీత గీసుకుంటేనే పోలీసులు సెక్షన్‌లో మార్పు చేసి కేసు నమోదు చేశారని, కనీసం జగన్ ఒక గంట కూడా హాస్పటల్లో చికిత్స పొందలేదన్నారు. అటువంటిది ఐదు సంవత్సరాల పాటు శ్రీనును జైల్లో ఉంచటం చాలా దారుణమన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఏ ఒక్క కేసు విచారణకు రాకుండా తాత్సర్యం చేస్తున్నారని విమర్శించారు.

వెంటనే బేషరతుగా కోడికత్తి శ్రీనును విడుదల చేయాలన్నారు.

తన నియోజకవర్గంలో కోడి కత్తి శ్రీనుకు, వారి కుటుంబ సభ్యులకు తన మద్దతు పూర్తిగా ఉంటుందని హర్ష కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హార్షకుమార్ దీక్షా శిబిరంకు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో చేరి తమ మద్దతు ప్రకటించారు.

# విడపనకల్లులో రూ.1.75 కోట్ల నగదు పట్టివేత



**అనంతపురం, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి** అనంతపురం జిల్లా విడపనకల్ల మండల కేంద్రంలో ఉన్న చెక్‌పోస్టు వద్ద పోలీసులు చేపడుతున్న తనిఖీలలో రూ.1.75 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన క్రిష్ణారెడ్డి తల్లని వెర్నా కారులో బళ్లారి వెళ్తున్నారు. గురువారం ఉదయం విడపనకల్లు చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ ఖాజాహుసేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డిలు తనిఖీలు చేపడుతున్నారు. వీరి వాహనాన్ని ఎస్ఐలు తనిఖీలు చేపట్టాగా 1.75 కోట్ల రూపాయలు పట్టుకున్నారు. ఈ డబ్బుకు ఎలాంటి ఆధారాలు చూపించలేదు. బెంగుళూరులో స్థలం కొనుగోలుకు వెళ్తున్నామని, దాని కోసం ఈ నగదును తీసుకెళ్తున్నామని చెప్పారు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో డబ్బును తరలిస్తున్న డబ్బును, కారును పోలీసులు సీజ్ చేశారు.

# మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిస్తాం

## - తటస్థ ప్రముఖులతో భేటీలో నారా లోకేష్

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అవకాశాలున్నప్పటికీ కనీసం మంచినీటి సౌకర్యం లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాలు కలిసి రావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి పరిధిలోని తటస్థ ప్రముఖులతో లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం ఆయన మంగళగిరికిచెందిన ప్రముఖులు పొట్టి గిరిజ, ప్రగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకునానరు. తొలుత మంగళగిరి 32 వార్డులో నివాసంఉంటున్న వైద్య దంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆదినారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరులు కిరాణా మర్చంట్స్ ఎదుర్కొంటున్న వృత్తి పరమైన సమస్యలను లోకేష్ తెలుసు కున్నారు.. రాబోయే రోజులలో నియోజక వర్గంలో వైద్యసేవలు విస్తృతం చేయటానికి డాక్టర్ గిరిజ, ఆదినారాయణల సహకారం తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లోకేష్ సంబంధిత రంగాలకు చెందిన వారిని ఆరా తీశారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక తొలి ప్రాధాన్య చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. అన్నిరకాల వనరులు, అవకాశాలున్న మంగళగిరిని ఆద ర్శంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకు అన్నివర్గాలుకలిసి రావాలని లోకేష్ కోరారు.

# సంక్షేమ పథకాలు ఎన్‌టిఆర్‌తోనే వచ్చాయి

## బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు



**బొబ్బిలి:జనవరి18ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అన్న నందమూరి తారకరామారావు తోనే వచ్చేయని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు తన రాజకీయ గురుభక్తిని చాటు కొన్నారు. గురువారం దివంగతనేత తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అద్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని పుర్కరించుకొని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు గ్రామంలో ఉన్న శిలా విగ్రహానికి పూలమాలవేసి అంజిలి ఘటించారు. అనంతరం నాకు రాజకీయ గురువు ప్రపంచ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,నందమూరి 28వ వర్ధంతి కార్యక్రమం మాపక్కిగ్రామంలో నిర్వహించడం నాకు చాలానందంగా ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం ఎన్‌టిఆర్ అప్పటిలో ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజా రంజకమైన పాలన సాగించారని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఇప్పటి వైఎస్ జగన్‌మోనరెడ్డి కూడా ప్రజలకు సంక్షేమంకు ఆనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తూన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగిలక్ష్మి, చింతాడ సర్పవచ్ బంకురుతిరుపతిరావు , ఎంసి చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉల్లికల్లు హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

## - శిక్షపడేందుకు కృషి చేసిన సిబ్బందికి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లను ఎస్పీ సన్మానం



జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామంలోకి చిన్న చౌడప్ప హత్య కేసులో (సిఆర్ నెంబర్ 24/2018 యు/ఎస్ 324, 307, 302, 109 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి అండ్ సెక్షన్ 25 ఆఫ్ ఆర్మ్స్, శింగనమల పిఎస్) నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఈ నెల 8వ తేదిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ తీర్పు నిచ్చిన విషయం విధితమే. ఈ నలుగురిలో కీలక నింధితుడికి రెండు జీవిత కాలాల శిక్ష కూడా విధించారు. ఈ కేసులో నింధితులకి శిక్ష పడేందుకు కృషి చేసిన జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లిరెడ్డి, కానిస్టేబుళ్లు బి.రామ్మోహన్, సుంకన్నలను జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** సామాజిక సమీకరణలో భాగంగా శింగనమల మండలం సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన యం.వీరాంజనేయులును శింగనమల సమన్వకర్తగా పార్టీ అధిష్టానం ప్రకటించింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సామాజిక సమీకరణలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్తల మార్పును స్వాగతిస్తున్నాము. ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి ఒక నిరుపేద ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యం.వీరాంజనేయులును జగనన్న సమన్వయకర్తగా నియమించడం హర్షిస్తున్నామన్నారు. సమన్వయకర్తగా నియమించిన యం.వీరాంజనేయులుకు సహకరిస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.

# చెల్లెలు షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్థానికి హాజరైన సిఎం జగన్ దంపతులు



మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధ కార్యక్రమంలో తల్లి విజయమ్మ,చెల్లెలు షర్మిల

**విజయవాడ,జపవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ సతీసమేతంగా హైదరాబాద్‌లో తన సోదరి షర్మిల్ కుమారుడు,తన మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధ వేడుకకు హాజరయ్యారు,. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదారాబాద్ చేరుకున్న సీఎం జగన్,ఆయన సతీమణి భారతీలు గండిపేటలో జరిగిన మేనల్లుడు రాజారెడ్డి, ప్రియల నిశ్యితార్ధ వేడుకల్లో పాల్డొని కాబోయే వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అన్న సీఎం జగన్‌కు షర్మిల అత్యంత ఆనందంతో ఆయనకు స్వాగతం చెప్పారు.తరువాత మేనల్లుని వివాహ నిశ్చితార్ధ కార్యక్రమంలో సీఎం జగన్ దంపతులు సంప్రదాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మేనల్లుడిని,అతని కాబోయే భార్యను ఆయన ఆశీస్సులు అందించారు.తరువాత ఆయన హైదారాబాద్ నుంచి విజయవాడకు బయలు దేరారు.జగన్ హైదారాబాద్‌కు చేరుకోగానే ఆయనకు అభిమానులు భారీగా స్వాగతం పలికారు.మేనల్లుని వివాహ నిశ్చితార్ధ కార్యక్రమానికి గోల్కొండ రిసార్ట్ వద్ద జగన్ అభిమానులు ఆయనకు అనుకూల నినాదాలు చేసారు.కుమారుని నిశ్చితార్ధ కార్యక్రమానికి రావడం పట్ల షర్మిల ఆనందం వ్యక్తం చేసారు.అన్నను షర్మిల,ఆమె భర్త అనిల్‌కుమార్ ఆప్యాయంగానే పలుకరిస్తూ కార్యక్రమానికి వచ్చిందినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం జగన్ తల్లి ఆప్యాయంగా ముద్దాడారు. అనంతరం రాజకీయంశాల్లో బీజీ కారణంగా చెల్లెలు షర్మిలకు తెలిపి జగన్ దంపతులకు తెలిపారు.మేనల్లుడి కాబోయే అత్తమామలు సీఎం జగన్ అత్యంత ఆప్యాయంగా పలుకరించారు.ఈ కార్యక్రమానికి ముందు షర్మిల మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ వైఎస్సార్ గౌరవం ఉన్నందునే తాను కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు.

ఈ రోజు జరుగుతుంది,కుటుంబ కార్యక్రమని దయతో తనకు సహకరించలని మీడియాను ఆమె అభ్యర్ధించారు. షర్మిల కుమారుని నిశ్చితార్ధం కుటుంబవాతావరణంలో ఆహ్లాదకరంగా జరిగింది.

# రైల్వే లోకో రన్నింగ్ ఖాళీలను తక్షణం భర్తీ చేయండి

## - డిఆర్ఎం కార్యాలయం ఎదుట ఎఐఎల్ఆర్ఎస్ఎ ధర్నా




డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎఐఎల్ఆర్ఎస్ఎ నేతలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 18 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న లో కో రన్నింగ్ విభాగం ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని అఃల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోషియేషన్ డిమాండ్ చేసింది. స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుతం అమలులో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12 నుంచి 19 వరకు వారం రోజులపాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్న జాతీయ పెన్షన్ పథకాన్ని రగ్గు చేసి,
పాత పెన్షన్ పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరారు. పనిగంటల ఉపాధి నియమ నిబంధనలు మేరకు 46 గంటల పిరియాడికల్ రెస్ట్ విధానాన్ని అమలు చేయాలని, నిర్ణీత కాల వ్యవధి కంటే అధజకంగా పనిచేస్తున్న లోకో రన్నింగ్ సిబ్బందికి ఇన్సెంటివ్‌ను మంజూరు చేయాలని, వరుసగా రెండు రాత్రులు పని చేస్తూ, 46 పనిగంటలు దాటి విధులు నిర్వహిస్తున్న రన్నింగ్ సిబ్బందికి తక్షణం హెడ్‌క్వార్టర్స్‌కు రప్పించి ఉపశమనం కల్పించాలని, హెడ్ క్వార్టర్స్‌లో 16 గంటల విశ్రాంతి తీసుకున్న సిబ్బందికి కాల్ బుక్ పంపించాలని, రైలింజన్, లోకోలలో అవసరమైన యాంత్రిక, సాంకేతిక పరికరాలను తదితర వాటిని కల్పించాలని, రైలింజన్లలో లోకో క్యాబ్‌లలో సిసి కెమెరాల ఏర్పాటును తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో అఃల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోషియేషన్ గుంతకల్లు డివిజనల్ కమిటీ సభ్యులు, వివిధ బ్రాంచిల నుంచి తరలి వచ్చిన అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిశలా చాటిన ఎన్టీఆర్

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగునాట సంక్షేమ రాజ్యానికి మొట్టమొదట శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత ఎన్టీరామారావు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. గురువారం ఎన్టీఆర్ వర్థంతి పురస్కరించుకుని ఆయనకు ఘనంగా అంజలి ఘటించారు.. ఎన్టీఆర్ మరణించి 28 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బడుగు,బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలేదేవుడు, సమాజమే దేవాలయం అని నినదించారని తెలిపారు. ఉమ్మడి ఎపికే కాదు దేశానికి సంక్షేమాన్ని పరిచయంచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. రైతులకు రూ.50కే హార్స్‌పవర్ విద్యుత్ ఇవ్వటంతోపాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో ఎన్టీఆర్ కొలువయ్యారన్నారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకానిన ప్రపంచ నలుదిశలా చాటా రన్నారు.. నేడు జగన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలు దోపిడీకి, వంచనకు గురవుతున్నా యన్నారు.. రాక్షస పాలనకు చరమగీతం పాడి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులమవుదామని పిలుపు నిచ్చారు. వచ్చేఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుదామని పేర్కొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో వికసిత్ సంకల్పయాత్ర: కేంద్రమంత్రి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** కంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార తెలిపారు. గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార, కాకినాడ ఎంపి వంగా గీత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పమని ఆయన అన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతీ పేదవాడికి చేర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం 15వ తేదీన జార్ఖండ్‌లో ప్రధానమంత్రి ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

# రసవత్తరంగా అమరావతి రాజధాని రాజకీయాలు

## తాడికొండ బరిలో మాజీ హోం మంత్రి సుచరిత!

**సచివాలయం, జనవరి18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి రాజధాని అమరావతిలోని తాడికొండ నియోజకవర్గంలో రాజకీయ ఎత్తుగడలు రసవత్తరంగా ఉన్నాయి. టీడీపీ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ 2009 నుంచి నియోజవ కర్గంలో బలమైన నేతగా పాతుకుపోవడంతో పాటు అమరావతి రాజధాని అంశం టీడీపీకి కలిసివస్తుందని టీడీపీ అదిష్టానం గెలుపుపై ధీమాగా ఉంది. ఇదిలా ఉంటే 2019 ఎన్నికల్లో తాడికొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉండవల్లి శ్రీదేవి సొంత పార్టీని విభేంధించి ప్రతిపక్ష పార్టీతో చేయి కలపడంతో పాటు విస్తృతంగా టీడీపీ ప్రచార సభల్లో పాల్గొంటున్న విషయం పాఠకులకు విధితమే. ఈ తరుణంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే విషయంలో గత కొంతకాలంగా తర్జనబర్జనలు పడుతూ ఎట్టకేలకు మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గ ఇన్జార్జిగా ప్రకటించారు. గతంలో టీడీపీ ఎమ్మెల్సీగా ఉన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి వైకాపా తీర్థం పుచ్చుకున్న కొంత కాలానికి తాడికొండ సమన్వయకర్తగా డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను నియమించారు. ఈ క్రమంలో అధికారపార్టీలో ఉన్న విభేదాలు భగ్గుమన్న నేపథ్యంలో సమన్వయకర్తగా కత్తెర సురేష్ కుమార్‌ను నియమించారు. అయినప్పటికీ ఆ పార్టీ అధినేత సీఎం జగన్ సర్వేల్లో కత్తెర సురేష్‌కు సానుకూలంగా లేకపోవడంతో మరోసారి అదిష్టానం ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే పదవిని వదులుకుని జగన్ వెంటే నడిచిన మేకతోటి సుచరిత పేరు తెరపైకి వచ్చింది. రాష్ట్ర హోంమంత్రిగా పనిచేసిన సమయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపవడంతో పాటు రాజధాని తుళ్లూరు మండల పరిధిలో సామాజికవర్గాల మధ్య విభేధాలు తలెత్తిన నేపథ్యంలో ఈ అంశాన్ని స్వయంగా పర్యవేక్షించి సద్దుమణిగేలా చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు చేపట్టడం ఆమెకు కలిసివచ్చింది. మరి ముఖ్యంగా రాజధాని అమ రావతి ఉద్యమ మహిళలు తలపెట్టిన న్యాయస్థానం -దేవస్థానం ర్యాలీలో పోలీసులు వ్యవహరించిన తీరును సైతం ఆమె ఖండించడంతో అమరావతి ప్రాంతంలో ఆమెకు కొంత సానుభూతి ఉంది. ఆమె స్వగ్రామం తాడికొండ నియోజకవర్గ పరిధిలోని ఫిరంగిపురం కావడంతో పాటు మండల జెడ్పీటీసీగా రాజకీయ అరంగేట్రం చేసి ప్రజల మన్ననలు పొందారు.

## వైఎస్సార్సీ నాల్గవ జాబితాలో ఇద్దరు అభ్యర్ధుల పేర్లు ఖరారు

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో** రాబోయే ఎ న్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసేందుకు వీలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మడకశిర నియోజకవర్గానికి ఈరె లక్కప్ప, శింగనమల నియోజకవర్గానికి ఎం.వీరాంజనేయులు పేరును ఖరారు చేస్తూ గురువారం రాత్రి వైసీపీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించింది. నాల్గవ జాబితాలో ఇద్దరు సిట్టింగ్ ఎంఎల్ఏలను కాదని కొత్తవారికి ఇవ్వడం గమనార్హం. మడకశిర ఎంఎల్ఏ డాక్టర్ తిప్పేస్వామిని పక్కన పెట్టి నియోజకవర్గ సమన్వయకర్తగా ఈరె లక్కప్పను నియ మించారు. ఈరె లక్కప్ప మడకశిర నియోజక వర్గంలోని గుడిబండ మండల కేంద్రంలో గల పంచాయతీకి మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. పల్లెలో మంచి వ్యక్తిగా వైసీపీ కార్యకర్తగా ఉన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎంఎల్ఏ స్థాయికి బరిలోకి దిగేందుకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఈరె లక్కప్పకు అవకాశం రావడంతో ఆ ప్రాంత వైసీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల్లో ఎలా రాణిస్తారో అని కూడా గుడిబండ వాసుల్లోచర్చ వుంది. శింగనమల సిట్టింగ్ ఎంఎల్ఏ జొన్నలగడ్డ పద్మావతి టికెట్‌కోసం గట్టిగా పట్టుపట్టినప్పటికీ శింగనమల స్థాన ంలో కూడా నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఎం.వీరాంజ నేయులును నియమించారు.

# క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్

## సింగిల్స్‌లో ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** భారత్‌లోజరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో భారత స్టార్‌షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ క్వార్టర్స్‌కు అర్హత పొందాడు. గురువారం ముగిసిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్‌లో ప్రణయ్ 20-22,21-14, 21-14 తేడాతో భారత్‌కే చెందిన ప్రియాంశు రజావత్‌ను



ఓడించాడు. తొలిసెట్‌లో ధాటిగా ఆడిపైచేయి సాధించిన రజావత్ ఆ తర్వాత తేలిపోయాడు. ప్రణయ్ వరుస రెండు సెట్లు గెలిచి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లాడు. ఇక పురుషుల రెండో రౌండ్‌లో భారత స్టార్ షట్లర్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు 21-14, 21-15తేడాతో యంగ్ పొహన్ లుచింగ్ యావో(తైవాన్)లపై విజయం సాధించారు. రెండుసెట్లలోనూ దూకుడుగా ఆడిన సాత్విక్‌చిరాగ్‌లు ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశమివ్వకుండా గేమ్‌ను సొంతంచేసుకుని క్వార్టర్స్‌కు చేరారు. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో థాయిలాండ్ స్టార్‌ప్లేయర్ కున్లావత్ వితిద్సరన్ 21-16,20-22, 21-23 తేడాతో హాంకాంగ్‌కు చెందిన లీచెక్‌యీచేతిలో ఓడిపోయాడు. మరోమ్యాచ్‌లో మూడో సీడ్ లిషి ఫెంగ్ ఛూఐనా క్రీడాకారిణి 14-21, 21-13, 9-21 తేడాతో అన్‌సీడెడ్ ప్లేయర్ జపాన్‌కు చెందిన కోకి వటనబె చేతిలో ఓడిపోయాడు.



# మరో రెండు పొట్టికప్‌లు షురూ

## నేటినుంచి ఐఎల్‌టి20, బిపిఎల్20

**న్యూఢిల్లీ:** పొట్టిక్రికెట్ అభిమానులకు మంచి మజా ఇచ్చేందుకు కొన్ని దేశాల ఫ్రాంచైజీలు సిద్ధం అవుతున్నాయి. టి20 ప్రపంచకప్‌కు ముందుఅన్ని జట్లకు సన్నాహకంగా జరిగే లీగ్‌క్రికెట్ ఇప్పటికే షురూ అయింది. తాజాగా మరో రెండు లీగ్‌లు శుక్రవారం నుంచి మొదలవుతున్నాయి. యునైటెడ్‌అరబ్ ఎమిరేట్స్ వేదిగా రేపటినుంచి ఇంటర్నేషనల్ లీగ్ టి20తోపాటు బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌ప్రీమియర్ లీగ్‌లు మొదలవుతాయి. ఇప్పటికే ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ లీగ్, దక్షిణాఫ్రికాలో ఎస్20ద్వారా పొట్టిక్రికెట్ అభిమానులకు టి20 వినోదం అందుతుంటేరేపటి నుంచి మరింతగా డోస్ పెరుగుతుంది. అరబ్బుల అడ్డా యుఎఇ, అబూదాబి, షార్జాలు వేదికగా ఐఎల్‌టి20 మొదలవుతోంది. మొత్తం 34 మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఈ లీగ్‌లో ఇది రెండోసీజన్. ఆరుఫ్రాంచైజీలు ఉన్న ఈ లీగ్‌సైతం మినీ ఐపిఎల్ వంటిదే ఆరింటిలో నాలుగు ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్, అబూదాబి నైట్‌రౌఐడర్స్, దుబాయ్‌కానయపిటల్స్, గల్ఫ్‌జెయింట్స్ భారత వ్యాపారులకు చెందినవే. గల్ఫ్‌జెయింట్స్ ఆదానిఫ్రాంచైజీ విజేతగా నిలిచిన ఈ సీజన్‌లో ఈసారి పలువురు అంతర్జాతీయ స్టార్‌క్రికెటర్లు వస్తున్నారు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్‌ప్రకటించిన డేవిడ్ వార్నర్‌తోపాటు కివీస్‌పేసర్‌ట్రెంట్ బౌల్ట్, విండీస్ వీరులు సునీల్‌నరైన్, ఆండ్రీ రసెల్, డ్వేన్‌బ్రావో, హెట్మెయిర్, మార్టిన్‌గప్టిల్ వంటి వాళ్లు రానున్నారు. 19నుంచి ఫిబ్రవరి 17వరకూ ఈలీగ్‌లోని మ్యాచ్‌లు దుబాయిలో 15, అబూదాబిలో 11, షార్జాలో ఎనిమిది మ్యాచ్‌లు జరుగుతాయి. రాత్రి 8 గంటలనుంచి మ్యాచ్‌లు మొదలవుతాయి. జీఛానెల్‌లో ఈ ప్రసారాలువస్తున్నాయి. ఇక పదోసీజన్‌గా బంగ్లాప్రీమియర్‌లీగ్ బిపిఎల్19నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ సాగుతాయి. ఏటుజట్లు వస్తునానయి.పాక్‌ప్లేయర్ బాబర్ ఆజమ్ వంటి స్టార్‌లు ఉన్నారు. ఖుల్నా టైగర్స్, దర్దంతో డాకా, కొమిలియా విక్టోరియన్స్,ఛతోగ్రామ్ ఛాలంజెర్స్, సిహ్లట్ స్ట్రైకర్స్, ఫార్చ్యూన్ బారిస్హాల్, రంగాపూర్‌రైడర్స్ పోటీల్లో ఉనానయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న ఎస్ఎ20, ఐఎల్టీ ముగిసాకా మరికొందరు ఆటగాళ్లు బిపిఎల్‌కు వస్తారు.

# అఫ్ఘాన్‌కెప్టెన్ సమ్మతితోనే రోహిత్ రెండోసారి బ్యాటింగ్

## ఇంతకూ రిటైర్ట్ హార్ట్ అయినట్లా లేక రిటైర్డ్ నాటౌటా?




**బెంగళూరు:** భారత్ ఆఫ్ఘన్ జట్లమధ్య బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగినమూడో టి20 మ్యాచ్ అత్యంత నాటకీయంగా ముగిసింది. రెండుసార్లు సూపర్ ఓవర్‌కు దారితీసిన ఈమ్యాచ్‌లో భారత్ అద్వితీయమైన విజయం సాధించింది. తొలిసూపర్‌ఓవర్‌లో రోహిత్‌శర్మ అజ్మతుల్లావేసిన ఓవర్‌లో రెండు భారీ సిక్సర్లు బాది ఆరోబంతికిక్రీజును వదిలేసాడు. ఆ సమయంలోరింకూసింగ్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రోహిత్ ఎందుకు బయటకు వెళ్లాడు? రోహిత్ రిటైర్డ్ హార్ట్‌గా ఔట్ అయ్యాడా? అలా వెళ్తే రెండోసారి ఎందుకు బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇంతకూ నిబంధనలు ఏమిటి? అన్న చర్చసాగుతోంది. 17 పరుగులుచేయాల్సి ఉండగా మొదటి సూపర్‌ఓవర్‌లో భారత్ ఐదు బంతుల్లో 15పరుగులుచేసింది.చివరి బంతికి రెండు సింగిల్స్ తీయాల్సి ఉంటే అలిసిపోయిన హిట్‌మ్యాన్ పెవిలియన్‌కు చేరాడు. అయితే ఇది రిటైర్డ్ ఔట్, రిటైర్డ్ నాట్‌ఔట్ అనేది క్లారిటీలేదు. కానీ రోహిత్ రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ సూపర్ ఓవర్‌లో ఔట్ అయితే తర్వాత సూపర్‌ఓవర్‌లో బ్యాటింగ్‌కు రావడానికి ఆస్కారం లేదని ఉంది. ఇక్కడ డిస్మిస్ అనేదే కీలకం. అయితే రోహిత్‌ఔట్ కాలేదు. టీమిండియా హెడ్‌కోచ్ ద్రావిడ్ తోపాటు ఇతరనరకికెట్‌పండితులు రోహిత్‌నిర్ణయాన్ని రిటైర్డ్ ఔట్‌గానే పిలుస్తున్నారు. ఇక క్లాజ్ 25.4.2 ప్రకారం పురుషుల టి20ల్లో ఒక బ్యాటర్ గాయం లేదా అస్వస్థతకారణంగా క్రీజును వదిలితే తిరిగి మరో సూపర్‌ఓవర్‌లోనూ బ్యాటింగ్‌కు రావచ్చు. అలాకాకుండా ఆ బానయటర్‌రిటైర్‌నడ నాటౌట్‌గానే పరిగణిస్తారని ఉంది. అయితేప్రత్యర్థి జట్టు సారథి సమ్మతితోమళ్లీ బ్యాటింగ్‌కు రావచ్చు అనికూడా ఉంది. ఈప్రకారం రెండోసారి రోహిత్ ఆఫ్ఘన్‌సారథి ఇబ్రహీం జద్రాన్ సమ్మతితోనే వచ్చాడని స్పష్టం అవుతోంది.



# డీప్‌ఫేక్ విడియోపై సచిన్ ఫిర్యాదు!

**ముంబయి:** సెలబ్రిటీల డీప్‌ఫేక్ విడియోలు ఆందోళన కలిగిస్తున్నాయి. మాస్టర్ బ్లాస్టర్‌సచిన్ టెండల్కూర్‌కు సంబంధిం చిన డీప్‌ఫేక్ విడియో ఇటీవల నెట్టింట్లో వైరల్ అయింది. ఈ వ్యవహారంలో ఒక గేమింగ్‌కంపెనీ యజమానిపై ముంబయి పోలీసులు కేసులునమోదుచేసారు. ప్రముఖ నటి రష్మిక డీప్‌ఫేక్ విడియోసంచలనం కలిగించింది ఆ తర్వాత ఎంతో మంది సెలబ్రిటీలు ఈ టెక్నాలజీ బాధితులయానయరు. సినీప్రముఖులు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. తాజా సాంకేతికతను వినియోగించుకుని కొందరు సచిన్ టెండూల్కర్ డీప్‌ఫేక్‌ను సృష్టించారు. స్కై వార్డ్ ఏవియేటర్ క్వెస్ట్ అనే గేమింగ్ యాప్‌కు సచిన్‌ప్రచారంచేస్తున్నట్లు అందులో ఉంది. అయితే ఈ విడియోలో ఉన్నది తాను కాదంటూ వివరణ ఇచ్చారు. టెక్నాలజీని విచ్చలవిడిగా దుర్వినియోగంచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సచిన్ పిఎ ముంబయి క్రైమ్ బ్రాంచ్‌పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ వ్యవహారంలో తాజాగా ఈ గేమింగ్‌కంపెనీయజమానిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# ఫిబ్రవరిలో ఎఫ్ఐఎమ్ వరల్డ్ చాంపియన్‌షిప్

## తొలిసారిగా పాల్గొంటున్న ఐఎన్‌డిఇ రేసింగ్ టీం

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎఫ్ఐఎమ్ వరల్డ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా ఓభారతీయ రేసింగ్ టీమ్ పాల్గొనబోతుంది. హైదరాబాద్‌కు చెందిన కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ఈజట్టును సొంతం చేసుకుని తొమ్మిదేళ్ల కాలానికి ఒప్పందం చేసుకుంది. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌డిఈ జట్టును ప్రకటించింది. ఇండి రేసింగ్ నుంచి ఐశ్వర్య, సాండ్రా గోమెజ్‌లు రైడ్ చేయనున్నారు. ఈసందర్భంగా రేసింగ్ వ్యవస్థాపకులు అబిషేక్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌పై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇండి రేసింగ్ ప్రారంభంతో రేస్‌ట్రాక్‌లో మాత్రమే కాకుండా సుస్థిరత్వం, లింగసమానత్వం, వినూత్నత స్ఫూర్తిని ప్రోత్సహించడంలో కొత్త పుంతలు తొక్కలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. భారతదేశం యొక్క మొట్టమొదటి గ్లోబల్ మోటార్ స్పోర్ట్స్ టీమ్‌ను స్థాపించడం ద్వారా కొత్తతరం భారతీయ రైడర్‌లను ప్రేరేపించాలని అనుకుంటున్నామన్నారు. రేసర్ ఐశ్వర్య ప్రిస్సే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించడం, వారిని గర్వపడేలా చేసే లక్ష్యంలో భాగస్వామ్యం కావడం ఒక ప్రత్యేక అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.కాగా ఈరేసింగ్ ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్‌లాండ్‌లలోని ట్రాక్‌లను అధిగమించి ,భారతదేశానికి చేరుకోవడంతో ముగుస్తుంది.

# రడుకాను, రిబాకినాకు షాక్

## రెండో రౌండ్‌లోనే ఓటమి

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ రెండో రౌండ్‌లోనూ పస్టార్ ప్లేయర్లకు షాకులు తప్పడంలేదు. గత ఏడాది మూడు సర్జరీలతర్వాత కొదినదరోజులకే టెన్నిస్ రాకెట్‌పట్టుకున్న బ్రిటన్ స్టార్ ప్లేయర్ ఎమ్మా రడుకానుతోపాటు గత ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ రన్నరప్ రిబాకినాలా పోరాటం రెండోరౌండ్‌లోనే ముగిసింది. మెల్‌బోర్న్‌లోని షోకోర్ట్ 2 వేదికగా ముగిసిన మహిళల సింగిల్స్ రెండోరౌండ్‌పోరులో రడుకాను, 4-6, 6-4, 4-6 తేడాతో చైనాకు చెరందిన యఫన్ వాంగ్‌చేతిలో ఓటమి చవిచూసింది. ఆట జరుగుతున్నంతసేపు రడుకాను అలిసిపోయినట్లు కనిపించింది. రెండోరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. గత ఏడాది మహిళల సింగిల్స్ రన్నరప్ కజకిస్తాన్‌క్రీడాకారిణి రిబాకినా పోరాటంకూడా రెండోరౌండ్‌లోనే ముగిసింది. మరో స్టార్‌ప్లేయర్ పోలండ్ సంచలనం టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌మాత్రంమూడో రౌండ్‌కు చేరింది. రాడ్‌లీవర్ ఎరీనాలోజరిగిన మ్యాచ్‌లో గత సీజన్ రన్నరప్ రిబాకినా 4-6,6-4,6-7 తేడాతో రష్యాకు చెందిన అన్నా బిల్కినోవాచేతిలో ఓడింది. గ్రాండ్‌స్లామ్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘ బ్రేక్‌గా సాగిన ఈమ్యాచ్‌లో రిబాకినాకు షాక్ తప్పలేదు. రెండు గంటల 46 నిమాషాలపాటు సాగిన ఈపోరులో రిబాకినా బిల్కినోవా ఢీ అంటే ఢీ అన్నట్లుగా పోరాడినా చివరికి కజకిస్తాన్ అమ్మాయికి ఓటమి తప్పలేదు.



# జైస్వాల్,పటేల్‌ల దూకుడు

## ఐసిసి ర్యాంకుల్లో టాప్‌టెన్‌లో చోటు

**దుబాయి:** ఐసిసి తాజాగా విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తాచూపించారు. బ్యాటింగ్‌లోయశస్విజైస్వాల్, బౌలింగ్‌లో అక్షర్‌పటేల్ టాప్‌పదిలోకి దూసుకువచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌తో రెండో టి20లో మెరుపు ఇన్నింగ్స్‌తో విజృంభించిన యశస్వి ఏడుస్థానాలు మెరుగుపడి ఆరోస్థానానికి రాగా ఇదే సిరీస్‌లో విశేషంగా రాణించిన అక్షర్‌పటేల్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకి ఐదోప్లేస్‌కు చేరాడు.అఫ్ఘన్ సిరీస్‌లో ఆడనప్పటికీసూర్యకుమార్‌యాదవ్ టాప్‌ప్లేస్‌ను కాపాడుకోగా ఆఫ్ఘన్ సిరీస్‌కు దూరమైన రుతురాజ్ ఓస్థానం కోల్పోయి తొమ్మిదోప్లేస్‌కు చేరాడు. ఆ జాబితాలో ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజమ్, ఎయిడెన్ మార్క్‌రమ్‌రెండునుంచి ఐదుస్థానాల్లో నిలిచారు.బౌలింగ్‌ఫరంగాచూస్తే ర్యాంకింగ్స్‌లో అక్షర్‌పటేల్ ఎఫెక్ట్‌సహచర బౌలర్ రవిబిష్ణోయ్‌పై పడింది. ర్యాంకింగ్‌లో బిష్ణోయ్ ఏకంగా నాలుగుస్థానాలు పడిపోయి ఆరోప్లేస్‌కు చేరాడు. జింబాబ్వే సిరీస్‌లో రాణించిన లంకబౌలర్లు హసరంగ తీక్షణ ఒకటిరెండుస్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా మూడోస్థానానికి వచ్చారు. అదిల్‌రషీద్ అగ్రస్థానంలో ఉంటే అకీల్ హోసేన్ ఓస్థానం మెరుగు పడి రెండోస్థానానికి చేరాడు.

# పసిడి నిల్వల్లో అమెరికా టాప్..నెదర్లాండ్స్ లాస్ట్


## టాప్ పది దేశాల్లో తొమ్మిదోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఏ దేశంలో అయినా సరే ఖజానాలో బంగారం నిల్వలు ఎక్కువ ఉన్నాయంటే ఆ దేశం ఆర్థిక స్థిరత్వానికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతిదేశం కూడా ఎంతోకొంత బంగారం నిల్వచేస్తుంటాయి. వీలున్నప్పుడల్లా వాటిని పెంచుతుంటాయి. దేశ కరెన్సీ విలువను కూడా బంగారం నిల్వలు ప్రభావితంచేస్తాయి. సురక్షితమైన పెట్టుబడి సాధనంగానూ దీన్ని పరిగణిస్తారు. అత్యధిక బంగారం నిల్వలు ఉన్న దేశాల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. అమెరికాలో అయితే 8133.46 టన్నులు బంగారం ఉంది. వాటి విలువ 4,89,133.74 మిలియన్ డాలర్లుగా ఉంది. జర్మనీలో అయితే 3352.65 టన్నులు కాగా విలువలు 2,01,623.07 మిలియన్ టన్నులుగా చెపుతున్నారు. ఇటలీలో అయితే 1,47,449.64 మిలియన్ డాలర్ల విలువైన 2451.84 టన్నుల బంగారం ఉంది. అలాగే ఫ్రాన్స్‌లో 1,46,551.80 మిలియన్ డాలర్ల విలువైన 2436.88 టన్నులు పసిడి నిల్వలుంటే రష్యాలో 1,40,287.50 మిలియన్ డాలర్ల విలువైన 2332.74 టన్నుల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. చైనాలో అయితే 1,32,795.43 మిలియన్ డాలర్ల విలువైన 21.91.53 టన్నుల బంగారంఉంది. స్విట్జర్లాండ్‌లో 62,543.91 మిలియన్ డాలర్ల విలువైన 1040 టన్నుల బంగారం ఉంటే జపాన్‌లో 50,875.51 మిలియన్ డాలర్ల విలువైన 845.97 టన్నుల బంగారం ఉంది. ఇక భారత్‌పరంగా చూస్తే 48,157.71 మిలియన్ డాలర్ల విలువైన 800.78 టన్నుల బంగారు నిల్వలున్నాయి. నెదర్లాండ్స్‌లో 36,832.02 మిలియన్ డాలర్ల విలువైన 612.45 టన్నుల బంగారం ఉంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో ఉంటే చిట్టచివరి రెండు స్థానాల్లో భారత్ నెదర్లాండ్స్ ఉన్నాయి. ఆర్థిక స్థిరత్వం పెరగాలంటే ఇలాంటి దేశాల్లో బంగారం నిల్వలను కూడా సమృద్ధిగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ఆర్థికరంగ నిపుణులు సూచిస్తున్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మరో సారి అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. ఓ దశలో 900 పాయింట్ల మేర నష్టపోయిన సెన్సెక్స్ తర్వాత మళ్లీ కొంత కోలుకుంది. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ 21,450పాయింట్ల స్థాయి దిగువన ముగిసింది. క్రితం ముగింపు 71,500.76 పాయింట్లతో పోలిస్తే 400 పాయింట్లకుపైగా నష్టపోయి 71,018.86 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 313.90 పాయింట్లు నష్టపోయి 71,186.86 పాయింట్లు వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 109.70 పాయింట్లు నష్టపోయి 21,462.25 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 2 పైసలు బలపడి రూ.83.12 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 78.29 డాలర్లు ఉండగా, బంగారం ఔన్స్ ధర దర 2011 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# వాణిజ్యం

## 6 లక్షల టిసిఎస్ టెక్కీలకు అప్‌డేట్..

**న్యూఢిల్లీ, జనవరి 18:** గడచిన కొన్ని నెలలుగా దేశంలోని టెక్ ఉద్యోగులు అనేక ఆందోళనలను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి వ్యాపారాల్లో వస్తున్న నూతన మార్పులు దీనికి కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెద్ద సంచలనంగా మారిపోయింది. ఇప్పటికే ఇది అనేక రంగాల్లో ఉద్యోగుల కోతలను ప్రేరేపిస్తూ భయాలను పెంచుతోంది. ప్రస్తుతం టెక్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు దీనిని ముఖ్యమైన ఆయుధంగా వాడుకుంటున్నాయి. మార్కెట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీలో అనుభవం ఉన్న పరిమిత సంఖ్యలో నైపుణ్యం కలిగిన కార్మికులు ఉండడం వల్ల భారతీయ ఐటి కంపెనీలు ఈ





రంగంలో ఎక్కువ ప్రాజెక్టులను చేపట్టలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ పరిస్థితిలోఇండియాలోని అతిపెద్ద ఐటిసేవలు, సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా ఉన్న టాటాలకు చెందిన టిసిఎస్ తన 5 లక్షలకుపైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు టెక్ పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పని చేసే అవకాశాన్ని కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ వద్ద పనిచేస్తున్న టెక్కీలకు తగిన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి వెల్లడించారు. ఇటీవలి మూడవ త్రైమాసిక ఫలితాలను విశ్లేషిస్తే డిసెంబర్ ముగిసేనాటికి టెక్ దిగ్గజం వద్ద మొత్తంగా 6,03,305మంది ఉద్యోగులు ఉన్నారు. జనరేటివ్ ఏఐ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. దీనికితోడు అప్లికేషన్ ప్రాంతాలు చిన్నవిగా ఉన్నాయి. ప్రస్తుతం 250 ఉత్పాదక ఏఐ ప్రాజెక్టులపై పనిచేస్తున్నట్లు టిసిఎస్ కొన్ని నెలల కిందట ప్రకటించింది. భవిష్యత్తులో ఏఐ అవసరాలకు అధిక డిమాండ్ ఉండే అవకాశం ఉన్నందున టిసిఎస్ ఇప్పుడు ఈ టెక్నాలజీపై పెట్టుబడి పెడుతోంది. టిసిఎస్ ఏఐ డాట్ క్లౌడ్ డివిజన్ ప్రెసిడెంట్ శివ గణేశన్ మాట్లాడుతూ ఉద్యోగులను ఏఐ నైపుణ్యంతో సన్నద్ధం చేయడంతో పాటు సరైన కంపెనీలతో భాగస్వాములుగా మార్చడం ఈ ప్రయాణంలో తొలి అడుగన్నారు.

# 'బోయింగ్' విమానాలకు ఆకాశ ఎయిర్ ఆర్డర్

**ముంబై, జనవరి 18:** పౌరవిమానయాన రంగంలోకి నూతనంగా అడుగుపెట్టిన 'ఆకాశ ఎయిర్' తన సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా 150 'బోయింగ్ 737 మ్యాక్స్' విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. 'మాక్స్ 10, 'మాక్స్ 8-200' శ్రేణి విమానాల కోసం తాజా ఆర్డర్ చేసినట్లు పేర్కొంది. కాగా 2021లో ఆకాశ ఎయిర్ 72 బోయింగ్ 737 మాక్స్‌లను బుక్ చేసుకుంది. గతేడాది మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. ఈ మొత్తంలో ఇప్పటికే 22 విమానాలను బోయింగ్ డెలివరీ చేసింది. ఇప్పుడు అదనంగా మరో 150 లోహ విహంగాల కొనుగోలుకు సిద్ధమైంది. తాజా ఆర్డర్‌తో కలిసి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. రానున్న ఎనిమిదేళ్లలో వీటి డెలివరీలను అందుకోనున్నట్లు కంపెనీ వెల్లడించింది. 2022లో ఆకాశ ఎయిర్ తన సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం విమానయాన రంగంలో దీని మార్కెట్ వాటా 4శాతంగా ఉంది. ఇప్పటివరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఈ సంస్థ, త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు లభించాయి. నిబంధనల ప్రకారం కనీసం 20 విమానాలు నడిపే ఎయిర్‌లైన్‌కే అంతర్జాతీయ కార్యకలాపాలు ప్రారంభించడానికి అనుమతి లభిస్తుంది. ఈ యేడాదిలోనే దోహా, రియాద్‌కు తొలి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఆకాశ ప్రణాళికలు చేస్తోంది.

# 20 నెలల గరిష్టానికి ఎల్ఐసి

**ముంబై, జనవరి 18:** ప్రభుత్వ యాజమాన్యంలోని ఎల్ఐసి సంస్థ ప్రపంచంలోని టాప్-5 ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటిగా ప్రస్తుతం కొనసాగుతోంది. ఐపిఒగా మార్కెట్లోకి అనేక అంచనాలతో వచ్చిన ఇన్సూరెన్స్ దిగ్గజం ఆ తర్వాత ఇన్వెస్టర్ల సొమ్మును నిండా ముంచి కొంత నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇదంతా అధిక వ్యాల్యుయేషన్ల వల్లే జరిగిందని తర్వాత తెలిసింది. కానీ ఇప్పుడు మాత్రం పెట్టుబడిదారులకు మంచి సమయం వచ్చిందని చెప్పుకోవచ్చు. గడచిన రెండు నెలలుగా ఎల్ఐసి స్టాక్ భారీగా పెరిగింది. ఈ కాలంలో షేరు ధర దాదాపు 45శాతం పెరిగి రూ.615 నుంచి రూ.893కి చేరుకుంది. అలాగే గత మంగళవారం స్టాక్ తొలిసారిగా బిఎస్ఇలో రూ.900 మార్క్‌కు చేరింది. దాదాపు 20 నెలల తర్వాత ఈ స్థాయికి షేర్ ధర చేరుకుంది. చాలా కాలం తర్వాత స్టాక్ గరిష్టాలకు చేరుకోవడంతో చాలా మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో షేర్ ధర స్వల్పంగా క్షీణతను నమోదు చేసింది. చాలా కాలంగా నష్టాలతో నిరాశకు గురైన పెట్టుబడిదారులకు ప్రస్తుత ర్యాలీలో మంచి ఊరట లభించింది. ప్రస్తుతం కంపెనీ ఈక్విటీ షేర్ల మార్కెట్ విలువ దాదాపు రూ.5.60 లక్షల కోట్లకు చేరుకుంది. దీంతో భారతదేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఎల్ఐసి 10వ స్థానానికి చేరుకుంది. ఎస్‌బిఐ తర్వాత విలువైన ప్రభుత్వ సంస్థగా కొనసాగుతోంది.





# ఐపిఒకు స్విగ్గీ కసరత్తు..!

**బెంగళూరు, జనవరి 18:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒకు రానున్నది. ఇందుకోసం సెబీకి దరఖాస్తు చేసేందుకు కసరత్తులు చేస్తోంది. బహుశా మార్చి ఏప్రిల్ నెలల్లోనే ఐపిఒకు రావచ్చన్నది అంచనా. అయితే ఎంతమేర ఐపిఒ ఉంటుందన్నది మాత్రం స్పష్టం చేయలేదు. ఐపిఒతోపాటు ఆఫర్‌ఫర్‌సేల్, కొత్తగా ఇష్యూ వంటివి కూడా ఉంటాయి. అలాగే డిఆర్‌హెచ్‌పి, ఆర్‌హెచ్‌పి ఫైలింగ్‌కు ముందే ప్రతి ఐపిఒ ప్లేస్‌మెంట్ కూడా తీసుకోవచ్చని అంచనా. స్విగ్గీలో వినియోగరంగ ఇంటర్నెట్ దిగ్గజం ప్రోసస్ 32శాతం వాటాలు కలిగి ఉంది. అంతేకాకుండా ఈ ఇష్యూద్వారా తన వాటాలను కూడా లిక్విడేట్ చేయవచ్చని అంచనా. అమెరికా కేంద్రంగా ఉన్న ఇన్వెస్కో ఇంక్, స్థానికంగా బుండి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ స్విగ్గీ మాతృకగా ఉంది. ఇటీవలే ఈ సంస్థ నుంచి మరోసారి నిధుల సమీకరణ కూడా చేపట్టింది. స్విగ్గీ ఫుడ్ డెలివరీ వ్యాపారం లాభాలదిశగా ఉందని సిఇఒ శ్రీహర్ష మాజేటి వెల్లడించారు. కంపెనీ ప్రారంభించిన తొమ్మిదేళ్లలోనే లాభాలదిశగా ఉంది. ప్రపంచంలోని ఫుడ్ డెలివరీ సంస్థల్లో స్విగ్గీ కూడా ఒకటిగా నిలిచింది.




# ఇండస్ ఇండ్ బ్యాంకు నిరకలాభం రూ.2301 కోట్లు

**ముంబై, జనవరి 18:** ప్రైవేటు రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకు త్రైమాసిక ఫలితాల్లో నికరలాభం 17.2 శాతం పెరిగినట్లు ప్రకటించింది. అక్టోబరు డిసెంబరు కాలానికిగాను 2301 కోట్ల నికరలాభాలు ఆర్జించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు మాత్రం రూ.2277 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేసారు. అయితే నిపుణుల అంచనాలను సైతం అధిగమించి బ్యాంకు మంచి పనితీరు చూపింది. నికర వడ్డీ అదాయం కూడా 17.8శాతం పెరిగి రూ.5295 కోట్లకు చేరింది. నికరలాభాలు రూ.2301 కోట్లుకాగా స్థూల నిరర్ధక ఆస్తులు 1.92శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో 1.93శాతం నుంచి స్వల్పంగా తగ్గాయి. అలాగే నికర నిరర్ధక ఆస్తులపరంగా 0.57శాతం మాత్రమే ఉన్నాయి. గత త్రైమాసికంలో చూస్తే 0.57శాతంగా ఉంది. వీటిలో ఎలాంటి మార్పులు లేవు. అయితే బ్యాంకు ఆర్థిక పరిపుష్టి మాత్రం పెరుగుతున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. మార్కెట్లు ముగిసిన తర్వాత ఆర్థిక ఫలితాలు వెలువడటంతో బ్యాంకు షేర్లపై పెద్దగా ప్రభావం చూపించలేదని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.